


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 184

ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ అమావాస్య రా.1.22, అశ్విని రా.1.07 వరకు, వర్జ్యం రా.9.23 నుంచి 10.53 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.21 వరకు

## భారత్‌లో భారీగా పెరిగిన ఉపాధి



- ప్రపంచ బ్యాంకు నివేదిక
- మరిన్ని సానుకూల ధోరణులకు అవకాశం
- శ్రామిక శక్తిలో పెరిగిన మహిళల భాగస్వామ్యం
- స్వయం ఉపాధి కోసం ఆసక్తి చూపిస్తున్న మహిళా లోకం

6 లో

## మావోయిస్టులపై కర్రెగుట్టల్లో ఆపరేషన్



- 5 రోజుల కాల్పుల్లో 38 మంది మృతి
- ఆపరేషన్ నిలిపివేయాలని, పౌర హక్కుల సంఘాలు డిమాండ్

వివరాలు-6లో

## ట్రంప్-జెలెన్‌స్కీ భేటీ



**సానుకూలంగా సాగిన చర్చలు!**

వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు.

వివరాలు-6లో

## యువతకు అవకాశాలు

# అందిస్తాం

- వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లోని నియామకాలు
- 51,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లేఖల అందజేత
- స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా అనేక చర్యలు చేపట్టాం
- దేశంలో అన్నింటా పెరిగిన మహిళల భాగస్వామ్యం
- స్వయం సహాయక సంఘాలలో 10 కోట్ల మందికిపైగా మహిళల పనిచేస్తున్నారు
- నిరుద్యోగులను ఉద్దేశించి ప్రసంగడించిన మోడీ

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లోని నియామకాలకు 51,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేసిన అనంతరం రోజ్ గార్ మేళా 15వ ఎడిషన్ ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ, ఆటోమొబైల్ మరియు పాదరక్షల పరిశ్రమలలో ఉత్పత్తి మరియు ఎగుమతులు కొత్త రికార్డులను సాధించాయని, భారీ సంఖ్యలో ఉపాధిని సృష్టించాయని అన్నారు.



6 లో

## ఏం జరిగినా ఎదుర్కొంటాం



**పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని**

- దాడి తర్వాత పాకిస్థాన్‌పై నిందారోపణలు చేస్తున్నారని వ్యాఖ్య
- తటస్థ, పారదర్శక విచారణకు సిద్ధమని ప్రకటన
- చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న పాక్ ప్రధాని

వివరాలు-6లో

## చేయాల్సింది

# చాలా ఉంది

- తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్ర
- ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాటం
- విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలే ఉద్యమానికి నాయకత్వం
- వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు
- తమ ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ కు అధికారం ఇచ్చిన ప్రజలు
- భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా.

వివరాలు-2లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మీ ప్రతిభను చాటండి

- విద్యార్థులు ఉన్నత చదువులతో లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవాలి
- ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచింది
- మంచి ర్యాంకులతో మీ గ్రామ గౌరవాన్ని, సంస్థ గౌరవాన్ని కాపాడారు
- బేగంపేట్ టూరిజం ప్లాజాలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ లక్ష్యాన్ని, గమ్యాన్ని చేరుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట్ టూరిజం ప్లాజా లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



2 లో

## పహల్గాం ఘటన

# పిరికిపంద చర్య

- ఇటువంటి దాడులతో భారత స్ఫూర్తిని చెదరగొట్టలేరు
- ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- ఇలాంటి ఘటన మళ్లీ దేశంలో జరగకూడదు
- కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య

జమ్ము కశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మశాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ జాతీయ బి.సి భవన్ నందు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాష్ణయ్య ప్రార్థించారు.



2 లో

## రాజకీయాలు మారిపోయాయి



- ప్రతిపక్షాలను అణచివేయడమే అధికార పార్టీల లక్ష్యం
- రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి
- అప్పుడే కొత్త ఆలోచనలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది
- భారత్ సమ్మిట్లో ఏఐసీసీ నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

వివరాలు-2లో

## అంతా ఇంతే!




అమావాస్య నాడు చంద్రుడి వెలుగొస్తుంది చూద్దాం పద!

## చరకాను తిప్పిన పొంగులేటి



## పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలు



3 లో

- తుపాకీ పట్టినోడు ఆ తుపాకికే బలిగాక తప్పదు
- 30 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామన్న పాక్ రక్షణ మంత్రి అంగీకరించారు
- బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు : బండి

## బీఆర్ఎస్ పనులన్నీ

# నాసికరమే

- బీఆర్ఎస్ 10 ఏళ్లలో సాధించలేదని.. ఏడాదిన్నరలో సాధించాం
- భారత్ సమ్మిట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో

కేసీఆర్ ప్రభుత్వం నాసిరకం పనులతో ప్రాజెక్టులను నాశనం చేసిందని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకూ ప్రమాదం పొంచి ఉందని ఎన్డీఎస్ఏ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, ఇంత మొత్తంలో వృాఎథా చేస్తే ఇతర దేశాల్లో పెద్ద శిక్షలు పడేవన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా

# పర్యావరణ సవాళ్లు

- అస్థిర వర్షపాతం, రికార్డు స్థాయిలో వేడిగాలులు, వరదలు, కోల్పోతున్న జీవవైవిధ్యం
- ఈ విషయంలో మనం వేగంగా... న్యాయంగా వ్యవహరించాలి..లేకపోతే చాలా నష్టపోతా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఈ మార్గంలో వెళ్తున్నాం
- భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి కొండా సురేఖ



2 లో

చారిత్రాత్మకమైన హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం సంతోషంగా ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్ లో మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రసంగించారు. ఈ సెషన్ యొక్క థీమ్ వాతావరణ న్యాయాన్ని వేగవంతం చేయడం. ఇది మన దేశానికి, ప్రపంచానికి చాలా అత్యవసరం... సందర్భోచిత. ఇది ఇకపై సైద్ధాంతిక ఆలోచన మాత్రమే కాదు. ఇది ఒక సజీవ వాస్తవికత కూడా.

# రాజకీయాలు మారిపోయాయి : రాహుల్ గాంధీ

● ప్రతిపక్షాలను అణచివేయడమే అధికార పార్టీల లక్ష్యం ● రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి ● అప్పుడే కొత్త ఆలోచనలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది ● భారత్ సమ్మిట్లో ఏఐసీసీ నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఏఐసీసీ నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పట్నుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## మేం ఇప్పుడే పని మొదలు పెట్టాం

# ఇంకా చేయాల్సింది చాలా ఉంది

● తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్ర ● ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ● ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాటం ● విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలే ఉద్యమానికి నాయకత్వం ● వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది ● ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు ● తమ ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ కు అధికారం ఇచ్చిన ప్రజలు ● ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడమే మా విధానం ● సంస్కరణల విషయంలో మేం పారదర్శకంగా, క్రియాశీలకంగా ఉన్నాం ● భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడింది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు..

తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం మా కర్తవ్యం. భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం. 15 ఆగస్టు 2024 న రూ.20,617 కోట్లు చెల్లించి 25లక్షల 50 వేల మంది రైతులను పూర్తిగా రుణ విముక్తులను చేశాం.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ రైతాంగానికి అప్పుల నుంచి విముక్తి లభించింది. భారతదేశంలోనే ఇది అతిపెద్ద రుణమాఫీ. మా రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతుభరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. భూమిలేని రైతుకూలీలకు ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.12,000 సాయం అందిస్తున్నాం. వ్యవసాయ రంగంలో భూమిలేని, భూమి కలిగిన రైతులకు కలిపి ఏటా రూ.20,000 కోట్లకు పైగా నిధులు ఇస్తున్నాం. రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. రైతుబీమా, పంటల బీమాలతో రైతులకు లబ్ధి చేకూరుస్తున్నాం.. యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం. మేం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగలిగాం. 5 లక్షల మంది యువతకు ప్రయోజనం కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించుకున్నాం. ప్రజోపయోగ విధానాలను రూపొందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది..

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నీటిపారుదల, విద్యపై దృష్టి సారించారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారు. ఆ తర్వాత వచ్చినముగ్గురు కాంగ్రెస్ ప్రధానులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్

వారు ఆధునికీకరణ, అభివృద్ధి, టెలికాం, సాఫ్ట్ వేర్ వంటి ప్రపంచ సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారు. వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు మా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ లలో జరిగిన పెట్టుబడుల సదస్సులకు మేం హాజరయ్యాం. ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి.

మా ప్రభుత్వానికి మహిళలు, రైతులు, యువతే ప్రధాన భాగస్వాములు. మా రాష్ట్రంలో అద్భుతమైన మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారు. కొంత మంది మహిళలు కలిసి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది స్వయం సహాయక సభ్యులున్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే మా లక్ష్యం. సోలార్ పవర్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులకు మహిళలను యజమానులను చేశాం. మన విద్యుత్ పంపిణీ సంస్థలు వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు మహిళా సౌర విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కార్పొరేట్ రవాణా సంస్థలతో పోటీ పడుతూ మహిళలు 600 బస్సులను నడుపుతున్నారు. సోలార్ ప్లాంట్లు, ఈవీ బస్సులు నడపడంలో అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలతో మన మహిళా పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి మహిళను ఇంటి యజమానిని చేయాలని సంకల్పించాం. తొలి ఏడాదిలో 4,50,000 కుటుంబాలకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.22 వేల కోట్లు అందిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం 15 నెలల్లో రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాం. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. మా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ .10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నాం. సీఎంఆర్ఎఫ్ ద్వారా పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఏడాదిలో ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,000 కోట్లు ఆర్థికసాయం అందించాం.

మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ను కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. న్యూయార్క్ లోని హడ్సన్ నది, లండన్ లోని థేమ్స్ నది, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదీ, నదీతీర అభివృద్ధిని అధ్యయనం చేశాం. భవిష్యత్తులో మూసీ మన నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మారి వేలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది. హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అనేక ఇన్ ఫ్రా ప్రాజెక్టులు చేపడుతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి నగరం ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. 370 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నాం.

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం పేదలకు పంచడమే మా విధానం. సంస్కరణల విషయంలో మేం పారదర్శకంగా, క్రియాశీలకంగా ఉన్నాం.

త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నాం. ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం

భారతదేశంలో కుల సర్వే నిర్వహించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గర్వంగా ఉంది. దేశంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ట్రాఫిక్ పోలీస్ విభాగంలో థర్డ్ జెండర్ ను రికట్ చేసుకున్న తొలి ప్రభుత్వం తెలంగాణ అని చెప్పడానికి సంతోషిస్తున్నా. మేం ఇప్పుడే పని మొదలు పెట్టాంఇంకా చేయాల్సింది చాలా ఉంది. ప్రజల జీవితాలను మార్చేందుకు మేం చేపట్టిన మిషన్ లో చేరాలని మీ అందరినీ ఆహ్వానిస్తున్నా

మీ అనుభవం, పరిజ్ఞానం, నైపుణ్యాలను మాతో పంచుకోండి. మీరే తెలంగాణ రైజింగ్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారితెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

## ప్రపంచ పర్యావరణ సంస్థకు

# పుదుచ్చేరి సీఎం అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిధ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వికులు చనిపోయిన వర్ధంతి దినోత్సవాల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# మీ ప్రతిభను చాటండి

● విద్యార్థులు ఉన్నత చదువులతో లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవాలి ● ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచింది ● మంచి ర్యాంకులతో మీ గ్రామ గౌరవాన్ని ,సంస్థ గౌరవాన్ని కాపాడారు ● ఇది ఇక్కడికే పరిమితం కాదు.. భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలి ● బేగంపేట్ టూరిజం ప్లాజా లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ లక్ష్యాన్ని, గమ్యాన్ని చేరుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట్ టూరిజం ప్లాజా లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ ,టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్, బీసీ సంక్షేమ శాఖ కమిషన్ బాల మాయాదేవి , గురుకుల సెక్రటరీ సైదులు ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు అభినందనలు శుభాకాంక్షలు. విద్యార్థి సంఘ నాయకుడిగా మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించాల్సిందే. ఈ సత్కారం ద్వారా మిగతా విద్యార్థులు నేను కూడా ర్యాంకులు తెచ్చుకోవాలి అనే స్ఫూర్తి పొందాలి. విద్యార్థుల తల్లిదండ్రులు , మాతృదేవో భవ,పితృదేవో భవ ,ఆచార్య దేవో భవ అని ఉపాధ్యాయులను గౌరవించుకొనే విద్యార్థులను తీర్చిద్దిద్దాలి. అధికారుల నిరంతర పర్యవేక్షణ తో వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచాం. మీ గ్రామ గౌరవాన్ని ,సంస్థ గౌరవాన్ని కాపాడారు. ఇది ఇక్కడికే పరిమితం కాదు.. భవిష్యత్ లో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. గ్రామీణ స్థాయిలో తల్లిదండ్రులకు చదువురాక వ్యవసాయ చేసుకునే స్థాయి నుండి ఈ స్థాయికి కష్టపడి ఎదిగాం హార్డ్ వర్క్ తో పాటు ఎక్కడ పోయిన గెలవాలి అంటే స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి..ఎక్కడ తడబాటు లేకుండా చెప్పాల్సింది చెప్పాలి

రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకోవాలి. సమస్య వస్తె ఎలా అధిగమించాలి అని నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. ఈ మూడు స్కిల్స్ ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఉన్నత విద్య లో అడ్మిషన్స్ ప్రాసెస్ ,ట్రైనింగ్ ,మనకి ర్యాంకుల సంబంధం లేదు అనకుండా వారికి అండగా ఉండాలి..వారికి గైడ్ చేయాలి

మంచి ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం చేస్తాం. రిజల్ట్ తక్కువ వచ్చిన పాఠశాల పై కూడా రివ్యూ చేస్తాం ..వారిలో మార్పు తీసుకొస్తాం

వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించేలా ప్రణాళికలతో ముందుకు పోతాం. 327 గురుకులాల్లో 700 కి పైగా హాస్టల్ లలో ప్రభుత్వమే అబ్బురపడేలా గురుకులాల్లో రిజల్ట్ వస్తుందనేలా సాధించాలి. గురుకులాల్లో అదనపు కరికులం యాక్టివిటీస్ సాధించాలి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తీసుకొస్తున్నాం. స్పోర్ట్స్ లో సైతం రాణించాలి. మే 10 నుండి జరిగే 150 దేశాలు పాల్గొంటున్న అందాల పోటీల ప్రారంభోత్సవ వేడుకల్లో మీకు కూడా ఆహ్వానం ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.. పాల్గొనండి. అక్కడ జరిగే పోటీల్లో చూడడానికి ప్రత్యక్షంగా పాల్గొనడానికి అవకాశం ఇస్తున్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు. గురుకులాల మీద విశ్వాసం ఉంచి పంపారు.. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. విద్యార్థులే నా పిల్లలు అనే విధంగా విద్యాబోధన అందించాలి. చదువుకొని లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవాలి. ఎంత బతికినమా పేరు తెచ్చుకున్నమా.. తల్లిదండ్రులకు పేరు తెచ్చామా అనే విధంగా ఉండాలి. ఇప్పుడు ర్యాంకులు రాని వారు.. వచ్చే సంవత్సరం సాధించాలి. ఇవుడు మంచి మార్కులు సాధించిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులు సెకండ్ ఇయర్ లో కూడా సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## ఏఐఎన్ పిఎస్ఎఫ్ జాతీయ

# ప్రధాన కార్యదర్శిగా రఘునందన్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాత పింఛను పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని.. ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్)జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం నాడు ఆయన ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమించబడ్డారు. ఈ నియామకాన్ని జాతీయ అధ్యక్షులు మంజీత్ సింగ్ పటేల్ ఫోన్ ద్వారా తెలియపరిచారని రఘునందన్ చెప్పారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు కొత్త పెన్షన్ పథకం లో ఉన్నారని రఘునందన్ స్పష్టం చేశారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ లో భాగస్వామ్య పింఛను పథకం అమలు ప్రారంభం అయ్యిందని,ఉద్యోగం అంటేనే ఒక సామాజిక భద్రత కాగా.. సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగి కి అర్థిక భద్రత తో పాటు సామాజిక భద్రత కూడా ఉండదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు. ప్రమాద వశాత్తు ఎవరైనా సి పి ఎస్ ఉద్యోగి కి అవాంఛనీయ సంఘటన కు గురైతే కనీసం లక్ష రూపాయలు కూడా వారి ఖాతా లో ఉండవని, అటువంటప్పుడు పెన్షన్ రాని ప్రభుత్వ ఉద్యోగం కన్నా ప్రైవేటు ఉద్యోగమే మిన్న అన్న భావన ను కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు. వచ్చే నెల ఉత్తర ప్రదేశ్ లో జరిగే జోనల్ సమావేశానికి తనను ఆహ్వానించారని మాచన తెలిపారు.

## బీఆర్ఎస్ 10 ఏళ్లలో సాధించలేదని..

# ఏడాదిన్నరలో సాధించాం

### భారత్ సమ్మిట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కేసీఆర్ ప్రభుత్వం నాసిరకం పనులతో ప్రాజెక్టులను నాశనం చేసిందని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకూ ప్రమాదం పొంచి ఉందని ఎన్డీఎస్ఏ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, ఇంత మొత్తంలో వృథా చేస్తే ఇతర దేశాల్లో పెద్ద శిక్షలు పడేవన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్లో ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడారు. రూ.వేల కోట్లు అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారు. కాళేశ్వరం, అన్నారం, సుందిళ్ల నిరుపయోగంగా ఉన్నా కూడా అత్యధిక పంట పండింది. యాసంగిలో 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. తాజాగా సీతారామసాగర్, సీతమ్మసాగర్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. ఏడాదిన్నరగా మేం చేసిన కృషి ఫలించింది. తెలంగాణకు ఇది పెద్ద ముందడుగు. దశాబ్దకాలంగా భారాస సాధించలేనిది.. మేం ఏడాదిన్నరలోనే సాధించాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగకరం. ఈ రెండు ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేస్తాం అని ఉత్తమ్కుమార్రెడ్డి తెలిపారు.

# ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సవాళ్లు

● అస్థిర వర్షపాతం, రికార్డు స్థాయిలో వేడిగాలులు, వరదలు, కోల్పోతున్న జీవవైవిధ్యం ● ఈ విషయంలో మనం వేగంగా... న్యాయంగా వ్యవహరించాలి..లేకపోతే చాలా నష్టపోతా ● తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఈ మార్గంలో వెళ్తున్నాం ● మన యువత వాతావరణ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది ● భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి కొండా సురేఖ




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః చారిత్రాత్మకమైన హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న భారత్ సమ్మిట్ లో ప్రసంగించడం సంతోషంగా ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్ లో మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రసంగించారు. ఈ సెషన్ యొక్క థీమ్ వాతావరణ న్యాయాన్ని వేగవంతం చేయడం. ఇది మన దేశానికి, ప్రపంచానికి చాలా అత్యవసరం... సందర్భోచిత. ఇది ఇకపై సైద్ధాంతిక ఆలోచన మాత్రమే కాదు. ఇది ఒక సజీవ వాస్తవికత కూడా. పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో కూడా వాతావరణ మార్పులు పెరుగుతుండటాన్ని మనం చూస్తున్నాము. అస్థిర వర్షపాతం, రికార్డు స్థాయిలో వేడిగాలులు, వరదలు, జీవవైవిధ్యం కోల్పోవడం జరుగుతున్నాయి. ఈ సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్పటికీ, దాని ప్రభావాలు మన అందరికీ స్థానికంగా కూడా ఉంటాయనీ తెల్సిందే. రైతులు, గిరిజనలు, మహిళలు, పిల్లలు, పట్టణ మురికివాడల నివాసితులు కార్బన్ ఉద్గారాలకు అతి తక్కువ కారణం. అయినప్పటికీ, వారు ఎక్కువగా బాధితులు అవుతున్నారు. ఈ విషయంలో మనం వేగంగా... న్యాయంగా వ్యవహరించాలి. లేకపోతే చాలా నష్టపోతా. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం... మేము ఇప్పటికే ఈ మార్గంలో వెళ్తున్నాం. వనమహోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణలో పచ్చదనం జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించడానికి మా ప్రభుత్వం 273 కోట్లకు పైగా మొక్కలను నాటింది. మా రాష్ట్ర ప్రభుత్వం అందరికీ శుభ్రమైన మరియు సురక్షితమైన తాగునీటిని ఇస్తున్నది. మా ప్రభుత్వం, ముఖ్యంగా మా శాఖ సౌరశక్తిని ప్రోత్సహిస్తున్నది. సన్నబియ్యం వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించమని రైతులను ప్రోత్సహించా. అడవుల్లో ఉండే గిరిజనలకు స్థిరమైన వనరుల నిర్వహణలో సమాజ హక్కులు, శిక్షణ ఇస్తున్నాం. వాతావరణ న్యాయాన్ని వేగవంతం చేయడం ప్రభుత్వాల పని మాత్రమే కాదు. దీనికి విద్యావేత్తలు, పరిశ్రమలు, యువత, పౌర సమాజం క్షేత్రస్థాయిలోని సంఘాల భాగస్వామ్యం అవసరం. ఈ మంచి సమావేశం ఆ సమిష్టి స్ఫూర్తికి కేంద్ర బిందువు అవుతుందని నేను బలంగా విశ్వసిస్తున్న. మన యువత వాతావరణ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందనీ నేను బలంగా నమ్ముతున్నా అని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# విద్యార్థులు గ్రామాలకు తరలండి.!

### పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వేసవి సెలవులలో విద్యార్థులందరూ పట్టణాలను వదిలిపెట్టి గ్రామాలకు వెళ్లి వారి జీవన స్థితిగతులను తెలుసుకోవాలని పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ మరియు ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు.శనివారం విద్యనగర్ లోని సంస్థ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యు సంస్థ ఆవిర్భావ కాలం నుండి వేసవి సెలవులలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన విధానం,వారి స్థితిగతుల పై అధ్యయన యాత్ర నిర్వహిస్తుందని దానిలో భాగంగానే ఈ సంవత్సరం మే నెల మొదటి వారంలో రాష్ట్రంలో గ్రామాలకు తరలండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఉత్తర,దక్షిణ తెలంగాణ జిల్లాల్లో జరుగుతుందని, దీనిలో అన్ని జిల్లాల పీ.డీ.ఎస్.యు విద్యార్థి నాయకులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుడు పి.మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.రాజేశ్వర్,పి.కిరణ్ మంద నవీన్,సహాయ కార్యదర్శిలు జీ.మస్తాన్,డి.ప్రణయ్,కె.శ్రీనివాస్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆసిఫ్,జీ.గౌతం, కె.ర్షూన్సీ,ఎం. నాగరాజు,హలీంపాషా, శ్రీనివాస్,సింహాద్రి, మనోజ్,ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఘటన పిరికిపంద చర్య

● ఇటువంటి దాడులతో భారత స్ఫూర్తిని చెదరగొట్టలేరు ● ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి ● ఇలాంటి ఘటన మళ్లీ దేశంలో జరగకూడదు ● ప్రతి యువకుడు సైనికుల వలె కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలపాలి ● కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః జమ్ము కశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మశాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ జాతీయ బి.సి భవన్ నందు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రార్థించారు. పహల్గాం ఘటన పిరికిపంద చర్యని మండిపడ్డారు. ఇటువంటి దాడులతో భారత స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. పహల్గాం లాంటి ఘటన మళ్లీ దేశంలో జరగకూడదని, టెర్రరిస్టుపై యుద్ధాన్ని రాజకీయాలకి అతీతంగా చూడాలని అన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంపై ఇలాంటి దాడులు ఏమాత్రం క్షమించరానివని తప్పనిసరిగా రానున్న రోజుల్లో పాకిస్తాన్ తీవ్రవాదులకు తీవ్రస్థాయిలో గుణపాఠం భారత్ చెప్పితీరుతుందని, అందుకోసం యావత్ భారత్ ప్రజలందరూ కూడా ఏకమై అవసరమైతే ప్రతి ఒక్కరు ఒక సైనికుడు వలె ఉగ్రవాదంపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని భారత జాతీయ సమగ్రతను జాతీయ ఐక్యతను కాపాడుకునేందుకు దేశ ప్రజలందరూ ఎప్పటికీ సిద్ధంగా ఉంటామని తెలుపుతూ పాకిస్తాన్ ముష్కరులను తీవ్రంగా హెచ్చరిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ భావోద్వేగ సమయంలో 140 కోట్ల మంది భారత ప్రజలంతా ఒక్కటిగా నిలబడాలి. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. ఇది పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఐకమత్యం చాటుకోవాల్సిన సందర్భం. దాడికి బాధ్యులైన వారిని ఉపేక్షించకూడదు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో భారత ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము. మన దేశం చూపిన ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి యువకుడు సైనికుల వలె ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, అనంతయ్య, పగిళ్ల సతీష్, సి.రాజేందర్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు ఆ అర్హత లేదు : మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదేళ్ల పాలనలో ప్రజల హక్కులను అన్ని రకాలుగా హరించిన బీఆర్ ఎస్‌కు తమ నాయకులను విమర్శించే అర్హత లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ విమర్శించారు. హెచ్ఐసీసీ నొవాటెల్ లో జరుగుతున్న అంతర్జాతీయ రాజకీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025లో న్యాయ పథ్ పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక చిత్ర ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఇతర దేశాలతో భారత్ కున్న సత్సంబంధాలు, చారిత్రక ఘటనలను నేటి తరానికి తెలియజేయాలనే సంకల్పంతోనే ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ ప్రగతిశీల ఉద్యమానికి మార్గ నిర్దేశం చేసేలా ఈ సదస్సును నిర్వహించామన్నారు. ప్రగతిశీల ఆలోచనలు, ప్రజాస్వామ్యం, ప్రపంచ శాంతి తదితర అంశాల్లో పనిచేసే 100 దేశాలకు చెందిన మేధావులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేశామన్నారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏఐ సాయంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఫోటోలను రెండు రోజుల ముందే సోషల్ మీడియాలో విడుదల చేయడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని బీఆర్ ఎస్ నాయకులకు సూచించారు.

# బీఆర్ఎస్ పనులన్నీ నాసిరకమే!

## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి విసుర్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ సీఎం కేసీఆర్పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం ఎనిమిదో వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వేషన్ సెంటర్లో జరుగుతున్న భారత్ సమ్మిట్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని అన్నారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారని ఆరోపించారు. తెలివి ఉన్న ఎవరైనా కాళేశ్వరం చేపడతారా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్కు పేరు వస్తుందని పక్కన పెట్టారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్పై కేటీఆర్కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

**బీఆర్ఎస్ పాలనలో వరంగల్ను విధ్వంసం చేశారు: నాయిని రాజేందర్ రెడ్డి**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ సభను వరంగల్ ప్రజలు బహిష్కరించాలని అన్నారు. ఇవాళ(శనివారం) వరంగల్లోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో బీఆర్ఎస్పై రాజేందర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్ను విధ్వంసం చేశారని ఆరోపించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేశారని మండిపడ్డారు. వరంగల్కు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. సభను పాత కరీంనగర్ జిల్లా.. ఇప్పటి హనుమకొండ జిల్లాలో పెట్టుకుని ఛలో వరంగల్ అంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వరంగల్కు ఏం సంబంధమని నాయిని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు.

## భారత్ సమ్మిట్‌లో మంత్రుల హల్‌చల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన భారత్ సమ్మిట్ కు మిమ్ములందరినీ ఆహ్వానించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాననీ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భారీ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాం అని అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజలు కేంద్రంగా అనేక కార్యక్రమాలు చేపట్టాం, వారే కేంద్రంగా పరిపాలన సాగిస్తున్నాం. అణగారిన, పేద వర్గాల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం అని తెలిపారు. మా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు చెప్పుకునేందుకు భారత సమ్మిట్ ఒక వేదిక మాత్రమే కాదు.. అనేక విషయాలు నేర్చుకునేందుకు ఉపయోగపడిందన్నారు. అహింస, స్వతంత్రం, శాంతి... మా గౌరవ నాయకునీ విజన్ న్యాయం వంటి అంశాలను గ్రహించామన్నారు. ఇప్పటికే వీటిని కొనసాగిస్తున్నాము, భవిష్యత్తులో మా పాలసీలు, పథకాలు, ఆలోచనల్లో వీటిని మరింత సమర్థవంతంగా కొనసాగిస్తాం అని అన్నారు.

### మే 7 నుంచి 31 వరకు

## మిస్ వరల్డ్ పోటీలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 72వ మిస్ వరల్డ్ 2025 అందాల పోటీల ప్రచారంలో భాగంగా 'ఫెమినా మిస్ ఇండియా 2023' విజేత నందిని గుప్తా శనివారం హైదరాబాద్ నగరానికి విచ్చేశారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, నందిని గుప్తాను శాలువాతో సత్కరించి, మిస్ వరల్డ్ పోటీల విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను, పర్యాటకులను మరింతగా ఆకర్షించే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ స్థాయి అందాల పోటీలకు ఆతిథ్యం ఇస్తోంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించే ఈ పోటీలు మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పోటీలలో సుమారు 140 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొంటారని అంచనా. పోటీలలో భాగంగా వివిధ కార్యక్రమాలను తెలంగాణలోని చారిత్రక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన 10 ప్రాంతాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, ప్రారంభ, ముగింపు వేడుకలను హైదరాబాద్ మహానగరంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భారీ కార్యక్రమం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచానికి పరిచయం చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు.

# పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలు

- తుపాకీ పట్టినోడు తుపాకికే బలిగాక తప్పదు
- ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన
- 30 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామన్న పాక్ రక్షణ మంత్రి
- బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు
- అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్ ను చూసి ఓర్వలేకపోతోంది
- మోదీ సర్కార్ తీసుకునే కఠిన నిర్ణయాలకు అండగా నిలవండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుండబోతున్నాయని అన్నారు. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన రోజ్ గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి అత్యంత ఇష్టమైన కార్యక్రమం రోజ్ గార్ మేళా. 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న నాయకుడు మోదీ. 2022 అక్టోబర్ 22న ప్రారంభమైన రోజ్ గార్ మేళా నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 రోజ్ గార్ మేళాలను నిర్వహించి 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసినం అని స్పష్టం చేశారు. ఈరోజు 15వ రోజ్ గార్ మేళా ద్వారా దేశవ్యాప్తంగా 51 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. అంటే దాదాపు 10 లక్షల మార్క్ కు చేరుకున్నట్లే... ఏ చిన్న అవినీతికి, పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోగా ఇన్ని లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం మామూలు విషయం కాదు. దేశవ్యాప్తంగా ఈరోజు 47 కేంద్రాల్లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నాం. 51 వేల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇవ్వడం గొప్ప విషయం. మన రాష్ట్రం విషయానికొస్తే హైదరాబాద్ సికింద్రాబాద్ లో నిర్వహించుకుంటున్నాం. ఇక్కడ ఎంసీహెచ్ఆర్డీ కేంద్రం నుండి సుమారు 700 మంది అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోబోతున్నారు. వీరిలో 100 మంది అభ్యర్థులకు నా చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం ఆనందంగా ఉంది. ఈరోజు అపాయిట్ మెంట్ లెటర్లు అందుకోబోతున్న అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు. వాస్తవానికి ఒక్కో పోస్టుకు భారీ ఎత్తున పోటీ నెలకొంది. ఆ పోటీని తట్టుకుని పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన మీ అందరికీ హ్యాట్సాఫ్. ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన మీరంతా ఇకపై మీకప్పగించిన బాధ్యతలను ఇష్టపడి నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోండి. ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే టెక్నాలజీని, ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగండి. మీకు తెలుసు. ఉద్యోగావకాశాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది మోదీగారి సంకల్పం. అందుకే 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకోగలిగాం. మాట ఇస్తే నెరవేర్చే ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో క్రమం తప్పకుండా వివిధ శాఖల్లోని ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసిన దాఖలేవు. ఆ ఘనత మోదీకే దక్కుతోంది. అంతేగాదు స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి మన భారతీయ యువతను ప్రోత్సహిస్తున్నారు. మన రాష్ట్రం విషయానికొస్తే... గత ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంలో విఫలమైంది. పేపర్ లీకేజీలు, కాలయాపనతో నిరుద్యోగులకు అన్యాయం చేసింది. ఈ ప్రభుత్వంలో కూడా అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం వాటికి తావులేకుండా క్రమం తప్పకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. అంతేగాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రభాగాన నిలిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానంలో నిలిపారు. మరో మూడేళ్లలో 3వ స్థానానికి తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారు. అట్లాగే భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా అప్పటికి అమెరికా, చైనాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలన్నదే మోదీ ఆకాంక్ష. మోదీ కృషిలో మీరంతా భాగస్వాములు కావాలని కోరారు.

# భారీ అగ్నిప్రమాదం.. 400 గుడిసెలు దగ్ధం..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హయత్నగర్ కుంట్లూరులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. రావి నారాయణ రెడ్డి నగర్లో పేదల గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్నాయి. మంటలు భారీగా ఎగసిపడటంతో స్థానిక ప్రజలు భయంతో తమ తమ గుడిసెల్లోంచి బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. 4 ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. సిలిండర్లు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు.ప్రమాదంపై జిల్లా ఫైర్ ఆఫీసర్ కేశవులు మాట్లాడారు. తమకు గంట క్రితం ఫైర్ స్టేషన్కి కాల్ వచ్చిందని.. కుంట్లూరు రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో గుడిసెలు తగలబడిపోతున్నాయని సమాచారం ఇచ్చారని తెలిపారు. వెంటనే ఎల్బీనగర్, హయత్నగర్లోని తమ సిబ్బందిని అలర్ట్ చేసి 5 ఫైర్ ఇంజిన్లను పంపించామన్నా. సుమారుగా 300 నుంచి 400 వరకు గుడిసెలు దగ్ధమైనట్లు తెలిపారాయన. ఇప్పటి వరకు దాదాపుగా మంటలు అదుపులోకి వచ్చాయని.. మరో 2 ఫైరింజన్లు వస్తున్నాయని ఫైర్ ఆఫీసర్ కేశవులు తెలిపారు. అబ్దుల్లాపుర్మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కుంట్లూరు రెవెన్యూ పరిధిలో రావి నారాయణరెడ్డి కాలనీ సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుందని సమాచారం వచ్చింది. తాము కూడా ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాము. ఎన్ని గుడిసెలు తగలబడ్డాయి, ఎంత ఆస్తి నష్టం జరిగిందనేది అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం. ప్రమాదానికి గల కారణాలు పోలీసులను అడిగి తెలుసుకుని నివేదిక ఇస్తాము అని తెలిపారు. ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒక గుడిసెలో మొదటగా మంటలు చెలరేగాయి. దాని నుండి పక్కనున్న గుడిసెలకు కూడా వ్యాప్తి చెందాయి. సుమారుగా 400 గుడిసెలు తగలబడిపోయాయి. మొదటగా తగలబడిన గుడిసెలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గుడిసెలో దేవుడి పూజ కోసం దీపం మంటలు అంటుకోవడంతో ఘటన జరిగినట్టు అనుకుంటున్నాము. వెనకాల పక్కన ఉన్న గుడిసెలోని సిలిండర్లు పేలడంతో ప్రమాదం పెద్దదయింది.

## కేసీఆర్‌కు థ్రెట్..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి కేటీఆర్పై అరవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్త చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన డబ్బుతోనే రేవు ప్లీనరీ సభ పెడుతున్నారని ఎంపీ అరవింద్ ఆరోపించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్హౌస్లో ఉంటున్నారని అన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనను కుటుంబ సభ్యులే చంపే అవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడారు.కన్నా బిడ్డలు ఆయనను కలవాలన్న ముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని ఎంపీ ధర్మపురి అరవింద్ చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్పై అరవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై టెక్నికల్ రిపోర్ట్ను మీడియాకు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన డబ్బుతోనే రేవు ప్లీనరీ సభ పెడుతున్నారని అరవింద్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం, అప్పటి ఇరిగేషన్ మంత్రిపైన సీబీఐ , ఈడీ విచారణ జరిపి జైల్లో పెట్టాలని అన్నారు. కేసీఆర్ కంటే రేవంతడ్డి అత్యంత డేంజర్ అని విమర్శలు చేశారు. రేవంతడ్డిని ప్రత్యామ్నాయంగా ప్రజలు ఎన్నుకుంటే పాత ఆఫీసర్లనే ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంలో అత్యంత అవినీతి అధికారులు ఉన్నారని ఆరోపించారు. ముందు అధికారుల మీద విచారణ చేస్తే ఎవరు సమర్థవంతమైన వారో తెలుస్తుందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# మా డబ్బులు ఇవ్వరా సార్!

- దరణి బాధితుల ఆవేదన
- ధరణిలో రిజిస్ట్రేషన్లు రద్దు చేసుకున్న వారి ఇబ్బందులు
- భూ భారతి రాకతో అయోమయం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ధరణిలో రిజిస్ట్రేషన్లకు డబ్బులు చెల్లించి స్లాట్ నమోదు చేసుకున్నవారు తరువాత వాటిని పలు కారణాలతో రద్దు చేసుకున్నారు. ఈ నగదును తిరిగి పొందేందుకు చాలా మంది సంవత్సరాల తరబడి కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతిని అమలులోకి తెచ్చేందుకు సన్నద్ధం అవుతోంది. దీంతో ధరణిలో స్లాట్ రద్దు చేసుకున్న వారిలో ఆందోళన వ్యక్తం అవుతోంది. అన్నదాతలు వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు, నాలా అనుమతులు, విరాసత్ కోసం, పేర్ల మార్పిడి, ఇంటి రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. అప్పుడు ధరణిలో చూపించినట్లుగా చలానా రూపంలో నగదు చెల్లించారు. వీటిలో అనేక కారణాలతో వారు ఈ స్లాట్లను రద్దు చేసుకున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి చలానా డబ్బులు తిరిగి రావాల్సి ఉంది. కాగా సంవత్సరాల తరబడి డబ్బులు రావడం లేదు. ఆర్డీవో, తహసీల్దార్, కలెక్టర్ ఆఫీస్ల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడకు చెందిన శ్రీలత ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రూ.30,000 ధరణిలో స్లాట్ బుక్ చేసుకున్నారు. అందులో గ్రౌండ్ ఫ్లోర్కు మాత్రమే ఆప్షన్ ఉంది. ఫస్ట్ ఫ్లోర్ ఆప్షన్ లేదు. దీంతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాక ఇబ్బందులు తలెత్తుతాయని రిజిస్ట్రేషన్ను రద్దు చేసుకున్నారు. ధరణిలో స్లాట్ బుక్ చేసుకున్న నగదు తిరిగి ఇప్పించాలని 2020 సంవత్సరంలో వేములవాడ సబ్రిజిస్ట్రార్కు దరఖాస్తు చేసుకున్నారు. అక్కడి నుంచి కలెక్టరేట్కు వచ్చింది. ఇప్పటికీ నగదు మాత్రం రాలేదు.

ఎల్లారెడ్డిపేటకు చెందిన శివరాత్రి నర్సవ్వ తనకు ఉన్న 1.37 ఎకరాల వ్యవసాయ భూమిని తన కుమార్తె దేవలక్ష్మి పేరున రిజిస్ట్రేషన్ చేసేందుకు ధరణిలో రూ.21,000 స్లాట్ బుక్ చేశారు. వ్యవసాయ భూమిని కూతురు పేరున రిజిస్ట్రేషన్ చేయడానికి కుటుంబసభ్యులు అభ్యంతరం చెప్పారు. స్లాట్ రద్దు చేసుకున్న నగదు తిరిగి ఇప్పించాలని 2022 సంవత్సరంలో హసీల్దార్కు దరఖాస్తు చేసుకున్నారు. మూడు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారుల నుంచి సరైన సమాధానం రావటం లేదు.

ధరణిలో కనిపించని వివరాలు : రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది స్లాట్లు రద్దు చేసుకున్న దానికి సంబంధించి కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి. కాగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధరణిలో వాటి వివరాలు ఏవీ కనిపించవు. అది ఏ స్థాయిలో ఉందనేది చూపించదు. నేరుగా అధికారులను సంప్రదించిన ప్రయోజనం ఉండదు. స్లాట్ రద్దు చేసుకున్న వారు పూర్తి ఆధారాలతో కలెక్టర్ ఆఫీస్లోని ధరణి సమన్వయకర్తను సంప్రదించాలి. వాటిని నిర్ధారించుకున్నాక కలెక్టర్ ఆమోదానికి పంపుతారు. కలెక్టర్ అనుమతితో నగదు చెల్లించేందుకు ఖజానా శాఖకు పంపుతారు. అక్కడ అన్నదాతలు దరఖాస్తులో చూపించిన బ్యాంకు అకౌంట్లో జమ కావాలి. ధరణిలో స్లాట్లు రద్దు చేసుకున్న డబ్బులు అకౌంట్లోకి రావడంలేదు. కలెక్టరేట్లోనూ వీటి పరిశీలన నిలిచిపోయింది. అధికారుల జాప్యంతోనే తమకు నగదు రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

## బీసీ వాదాన్ని గ్రామాల్లో విస్తరించాలి

- ఎంబీసీ నుండి మొదలు బిసి వరకు బీసీలకు జరిగిన అన్యాయంపై వివరించాలి
- బీసీ శిక్షణ తరగతుల్లో దిశా నిర్దేశం
- మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగరావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో బీసీ వాదాన్ని గ్రామ గ్రామాన విస్తరించాలని దీనికి తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో, గ్రామాలలో బీసీలం అందరం ఒకటే అని, బిసి భావజాలం, తీసుక రావడానికి గ్రామాల్లోకి వెళ్ళడానికి మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో ముఖ్యులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో బీసీ ఉద్యమం బలోపేతమైతే తెలంగాణ రాష్ట్రంలో మార్పు తథ్యమని తద్వారా బీసీలకు రావాల్సిన వాటా తప్పకుండా దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, నేరెళ్ల దేవేందర్, పూస నరసింహ బెస్త, నక్క కాశీనాథ్, గునుగంటి చంద్రశేఖర్ గౌడ్, చుక్కల సత్యనారాయణ బెస్త, పెద్దపూర బ్రహ్మయ్య, వట్టిపల్లి వెంకటయ్య, వడ్డేపల్లి దశరథ సాగర్, భరద్వాజ్ ముదిరాజ్, మారోజు రాజు చారి, గౌటీ రమా, మున్నూరు రమేష్, జక్కుల బాలరాజ్ యాదవ్, ఆవుల వెంకట్ యాదవ్, అదే పార్టీ రమేష్ నాయీ, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, నాంపల్లి రవి, మహంకాళి శివ, మెట్కార్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో కొనసాగుతున్న

## ఏసీబీ సోదాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఏసీబీ అధికారులు శనివారం ఏకకాలంలో రైడ్స్ చేయడం సంచలనంగా మారింది. కాళేశ్వరం మాజీ ఈఎన్సీ హరీరామ్కు చెందిన హైదరాబాద్లోని నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఆధారంగా ఏసీబీ అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. ఏక కాలంలో 14 చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కాళేశ్వరం డిజైన్లో హరీరామ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హరీరామ్ విచారణకు హాజరయ్యారు. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ రిపోర్టులో వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్లో అనేక లోటుపాట్లు ఉన్నాయని రిపోర్టులో పేర్కొంది. ఈ రిపోర్టు ఆధారంగానే కాళేశ్వరం ప్రాజెక్టో కీలకంగా వ్యవహరించిన అధికారుల పాత్రపై ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ నేతలు మొదటి నుంచి ఆరోపణలు చేస్తున్నారు.


CSB Bank
Trusted Heritage Smart Future
(Registered Office : Thrissur)

ఆస్తి రికవరీ బ్రాంచ్: 2వ అంతస్తు, శివ కాంప్లెక్స్, 54- ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్, కోయంబత్తూర్ 641 018, ఫోన్: 0422-2383055, 90726 01307, E.mail : arbcbe@csb.co.in

**Demand Notice U/s.13(2) of SARFAESI Act 2002**

1. **శ్రీ కరుపాకుల చెన్నా రెడ్డి,** S/o కరుపాకుల యాదవ రెడ్డి, D-1-32-1/610, శ్రీ సాయి రామ్ నగర్, కాప్రా సికింద్రాబాద్ ECIL, హైదరాబాద్, తెలంగాణ-500 062
2. **శ్రీమతి కరుపాకుల దేవి,** W/o. కరుపాకుల చెన్నా రెడ్డి, D-1-32-1/610, శ్రీ సాయి రామ్ నగర్, కాప్రా సికింద్రాబాద్ ECIL, హైదరాబాద్, తెలంగాణ-500 062.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క S.13(2) కింద **Ref No.ARBCBE/SARFAESI/371/2025 తేదీ: 24.01.2025** ద్వారా మేము Regd A/D నోటీసు జారీ చేసాము. డిమాండ్ నోటీసు ప్రకారం, **31.12.2024 నాటికి రూ. 29,93,631.59 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే)** మొత్తం **01.01.2025** నుండి భవిష్యత్తు వడ్డీ, జరిమానా ఛార్జీలు, ఖర్చు మరియు ఖర్చులతో బ్యాంకుకు చెల్లించాల్సి ఉంది. మేము పదే పదే అభ్యర్థించినప్పటికీ, బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించడంలో మీరు డిఫాల్ట్ అయినందున **07.04.2022**న NPAగా వర్గీకరించబడిన రుణ ఖాతాలలో ఉన్న మొత్తానికి మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు. **24.01.2025** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా, మీరు నోటీసు ఇచ్చిన 60 రోజులలోపు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో ఆ రుణాన్ని చెల్లించడంలో విఫలమైతే, SARFAESI చట్టం యొక్క u/s. 13 (4) కింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది, ఇందులో మీరు క్రింద వివరించిన విధంగా బ్యాంక్‌కు అనుకూలంగా సృష్టించిన భద్రతా వడ్డీ అమలు ఉంటుంది మీకు జారీ చేయబడిన **24.01.2025** నాటి నోటీసు అందించబడకుండా తిరిగి ఇవ్వబడినందున, ఈ నోటీసును ప్రచురించడానికి మేము బాధ్యత వహిస్తున్నాము. ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు పైన పేర్కొన్న బాధ్యతను మీరు పై చట్టం యొక్క S.13(2) కింద నిర్వర్తించవలసిందిగా ఇందుమూలంగా కోరుతున్నాము, లేకుంటే పైన పేర్కొన్న చట్టం యొక్క S.13(4) కింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా వ్యవహరించడం ద్వారా బదిలీ చేయకూడదు.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది.

**స్థిరాస్తి వివరాలు**

135 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు నిర్మాణ ప్రాంతం 800 చదరపు అడుగుల నివాస గృహం (గ్రౌండ్ ఫ్లోర్) సై. నెం. 213 మరియు 222 కింద ఉంది, సాహితి వసంత వల్లి ప్లాట్ నెం. 11, రాంపల్లి గ్రామం, గ్రామ పంచాయతీ కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 501 301లో ఉంది. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 10, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 12, దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.

తేది : 24.01.2025
స్థలం : కోయంబత్తూర్

అధీకృత అధికారి
CSB BANK LTD





# దిగి వచ్చిన ట్రంప్

డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచిపోయాయి. 'అమెరికా ఫస్ట్' నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తన నిరంకుశత్వంతో ప్రపంచానికే తలనొప్పిలా తయారయ్యారు. ఒకటా ,రెండో ఎన్నో కఠిన విధానాలతో ప్రపంచంతో శత్రుత్వం పెంచుకుంటూ పోయారు. కానీ ఎప్పుడైతే తన చర్యల వల్ల పూర్తిగా తనకే నష్టం వస్తుందని అనిపిస్తుందో అక్కడ పూర్తిగా కాకపోయినా అమెరికాను పక్కన పెట్టి తనకు నష్టం కలుగుతుందన్న చోట మాత్రం కొంత తగ్గుతునూ ఉన్నారు.అలాగే రష్యా ,ఉక్రెయిన్ ల విషయంలో కూడా రష్యాను గట్టిగా సమర్థించిన ట్రంప్ ఇప్పుడు పుతిన్ పై కోపంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. నిలకడ లేని మనస్తత్వం, మూర పు అధికార పంతంతో సాగిపోతున్న ట్రంప్ కి వ్యతిరేకత ప్రపంచం నుండే కాకుండా అమెరికా నుండే ఎదురుకావడం విశేషం. ఈ మూడు నెలలు దాటిన పాలనలోనే హార్వర్డ్ పై విరుచుకుపడటం, మస్క్ తో కలిసి ఏర్పాటు చేసిన కొత్త శాఖతో ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కఠినంగా ఉండటంబీ ఇవే కాక ఎన్నో విషయాల్లో అమెరికన్ల నుండే వ్యతిరేకతను ఎదుర్కున్నారు.

ట్రంప్ అధ్యక్షతలో అమెరికా అనేక అంతర్జాతీయ ఒప్పందాల నుండి వైదొలిగింది, వాటిలో పారిస్ క్లైమేట్ ఒప్పందం, ఇరాన్ అణు ఒప్పందం, మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) సభ్యత్వం ఉన్నాయి. ఈ చర్యలు ప్రపంచంలో అమెరికా పట్ల నమ్మకాన్ని తగ్గించాయి. మిత్ర దేశాలు అమెరికా యొక్క నిబద్ధతపై సందేహాలు వ్యక్తం చేశాయి.

ట్రంప్ చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై టారిఫ్లు విధించడం ద్వారా వాణిజ్య యుద్ధాలను ప్రారంభించారు. ఈ చర్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను కలిగించాయి. పెవ్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన సర్వే ప్రకారం, 33 దేశాలలో 68% మంది ట్రంప్ టారిఫ్ విధానాలను వ్యతిరేకించారు.

ట్రంప్ ఉక్రెయిన్-రష్యా సంక్షోభంలో రష్యా పక్షపాతంగా వ్యవహరించారని విమర్శలు వచ్చాయి. ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని లాంఛనంగా ఉంచుతూ, క్రిమియా రష్యాకు చెందుతుందని సూచించిన శాంతి ప్రణాళికపై విమర్శలు వచ్చాయి. ఈ విధానం అమెరికా యొక్క సాంప్రదాయ మిత్ర దేశాలైన ఉక్రెయిన్ మరియు నాటో సభ్య దేశాలతో సంబంధాలను ప్రభావితం చేసింది.

ట్రంప్ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనలపై స్పందించడంలో నిర్లక్ష్యం చూపిందని విమర్శలు వచ్చాయి. ఉదాహరణకు, చైనా యొక్క జిన్జియాంగ్ ప్రాంతంలో ముస్లింలపై జరుగుతున్న అణచివేతపై ట్రంప్ ప్రభుత్వం మౌనం పాటించింది. ఇది అమెరికా యొక్క మానవ హక్కుల పరిరక్షణలో నిబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తింది.ట్రంప్ నాటో సభ్య దేశాలను రక్షణ ఖర్చులపై విమర్శించడం, మరియు కొరియా, కెనడా వంటి మిత్ర దేశాలతో వాణిజ్య వివాదాలు కలిగించడం ద్వారా, అమెరికా యొక్క మిత్ర దేశాలతో సంబంధాలు బలహీనపడ్డాయి. ఇది ప్రపంచంలో అమెరికా యొక్క నాయకత్వ స్థానం పట్ల అనిశ్చితిని కలిగించింది.

ట్రంప్ విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించాయి. టారిఫ్లు, వాణిజ్య యుద్ధాలు, మరియు అంతర్జాతీయ ఒప్పందాల నుండి వైదొలగడం వంటి చర్యలు మార్కెట్లో అస్థిరతను కలిగించాయి. ఫాక్స్ బిజినెస్ కరస్పాండెంట్ చార్లీ గస్పారినో ప్రకారం, ట్రంప్ విధానాలు అమెరికాను మాంద్యానికి దగ్గర చేశాయి.

ట్రంప్ ప్రభుత్వం ట్రాన్స్జెండర్ సైనికులపై ఆరోగ్య సేవలను నిలిపివేయాలని నిర్ణయించగా, ఫెడరల్ న్యాయమూర్తులు ఈ నిర్ణయాన్ని అడ్డుకున్నారు. పెంటగన్, కోర్టు ఆదేశాల ప్రకారం, ట్రాన్స్జెండర్ సైనికులకు ఆరోగ్య సేవలను పునరుద్ధరించింది. ఈ చర్యలు ట్రంప్ పాలనలో మైనారిటీ హక్కులపై ప్రభావాన్ని చూపుతున్నాయి.

ట్రంప్ ప్రభుత్వం, జర్నలిస్టుల ఫోన్ రికార్డులపై సబ్పీనాలను పునరుద్ధరించింది. ఇది మీడియా స్వేచ్ఛపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ట్రంప్ ప్రభుత్వం, డైవర్సిటీ, ఈక్విటీ, మరియు ఇన్క్లూజన్ (డి ఈ ఐ ) కార్యక్రమాలను తగ్గించేందుకు కంపెనీలపై ఒత్తిడి తెస్తోంది. కంపెనీలు, ట్రంప్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంటూ, ఉద్యోగుల నుండి విమర్శలు ఎదుర్కొంటున్నాయి.మాజీ ఉపాధ్యక్షుడు ఆల్గోర్, ట్రంప్ పాలనను నాజీ జర్మనీ ప్రారంభ దశలతో పోల్చారు.

ట్రంప్ ప్రభుత్వంలో ఉన్నతాధికారులు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ట్రేడ్ సలహాదారు పీటర్ నవారో, డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సెత్ వంటి వ్యక్తులు పరస్పర విమర్శలు చేస్తూ, ప్రభుత్వంలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ గతంలోని ఘర్షణాత్మక, దాడి ధోరణిని కొంతవరకు తగ్గిస్తూ, ప్రపంచ దేశాల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు అనుసరిస్తున్న మారిన వ్యూహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో ట్రంప్ "అమెరికా ఫస్ట్" నినాదంతో ప్రపంచాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అనేక అంతర్జాతీయ ఒప్పందాల నుంచి వైదొలిగిన వాస్తవం తెలిసిందే.

అయితే తాజా పరిస్థితులను చూస్తే, అతను తన రాజకీయ ప్రయోజనాల కోసం మరియు ఆర్థిక మార్కెట్ల పరిరక్షణ కోసం కొంత మార్పును స్వీకరించాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు.పరాజయాల గుణపాఠాలు, అలాగే ప్రపంచవ్యాప్తంగా అమెరికా శ్రేణిని పునరుద్ధరించాల్సిన అవసరం ఇవన్నీ అతని మార్పుకు ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. చైనా, ఉక్రెయిన్, రష్యా, యూరప్ వంటి దేశాలతో కొనసాగుతున్న వాణిజ్య, భద్రతా సమస్యలు కూడా ట్రంప్ మృదుత్వానికి కారణమయ్యాయి.

ట్రంప్ కొన్ని సందర్భాల్లో తన గత వ్యాఖ్యలకు విరుద్ధంగా మాట్లాడారు:మునుపు టారిఫ్లు అవసరమని చెప్పిన ట్రంప్, తర్వాత వాటిని తగ్గించారు.కఠిన వలస విధానాలను సమర్థించిన ట్రంప్, తర్వాత కొన్ని సడలింపులు చేశారు.పర్యావరణ నియంత్రణలను తొలగించిన ట్రంప్, తర్వాత కొన్ని నియంత్రణలను పునరుద్ధరించారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా కీలక పాత్ర పోషిస్తోంది.

ట్రంప్ తీసుకున్న అధిక దిగుమతి పన్నుల (టారిఫ్ల) నిర్ణయం కారణంగా, గ్లోబల్ మార్కెట్లలో తీవ్ర ఊగిసలాట ఏర్పడింది. ఇలాంటి సమయంలో, ప్రపంచం ట్రంప్ పాలన పట్ల అవిశ్వాసంతో చూస్తోంది. అందుకే, ట్రంప్ మార్కెట్ నమ్మకాన్ని పెంపొందించేందుకు తన వైఖరిని కొంత వరకు మార్చుకుంటున్న వైఖరి కనిపిస్తోంది. ఈ మార్పు చర్యల ద్వారా విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

ఈ చర్యలన్నీ కూడా ట్రంప్ దిగి వచ్చినట్టు అనిపించేలా చేస్తున్నాయి.నిలకడ స్వభావం లేని ట్రంప్ లో ఈ మార్పు శాశ్వతమో కాదో వేచి చూడాల్సిందే. ఒకవేళ ఈ మార్పు కొనసాగితే మాత్రం ప్రపంచం ఇప్పుడు అన్ని రంగాల్లో ఎదుర్కుంటున్న అస్థిరతకు పరిష్కారం దొరికినట్టే.

# గులాబీ జెండా నవంబర్ 2028లో ఎగిరేనా?



- తెలంగాణా అస్తిత్వమే లక్ష్యంగా ఏర్పడిన టిఆర్ ఎస్
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి అధికారంలోకి వచ్చింది
- బిఆర్ ఎస్ గా రూపాంతరం చెందాక తెలంగాణ కూదూరమైందన్న భా వన
- ఆక్రమంలోనే 2023 ఎన్నికల్లో ఓటమి పాలై ప్రతిపక్షంగా నిలవాల్సివచ్చిందట
- మళ్లీ రానున్న ఎన్నికలే లక్ష్యంగా వరంగల్ వేదికపై శంఖారావం పూరించనున్న కేసీఆర్

**తేజస్వి**
**హైదరాబాద్**

తెలంగాణా అస్తిత్వమే లక్ష్యంగా ఏర్పడిన బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పడి పాతికేళ్ళు అయిపొయింది. 2023 ఎన్నికల్లో ఓటమి పాలై ,ప్రతిపక్షంగా కూడా గట్టిగా కనబడకుండాబీ ఎమ్మెల్సి ఎన్నికలకు దూరంగా ఉంటూబీ నిశ్శబ్దంగా ఉంటుంది ఈ గులాబీ పార్టీ. ఈ మౌనం ఏ రాజకీయ తుఫాను సృష్టించడానికో తెలియకపోయినా,ఈ రజతోత్సవ వేడుకల సందర్భంగా మాత్రం బి ఆర్ ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల వ్యూహాల కసరత్తు మొదలెట్టాల్సిందే. 2001 ఏప్రిల్ 27న, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. లక్ష్యం ఒక్కటే - ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటం. తెలంగాణ ప్రజల్లో ఉన్న గుండె చప్పుడు విన్న కేసీఆర్, ఉద్యమానికి కొత్త శక్తిని నింపారు. 1980ల నుంచే తెలంగాణ ప్రాంతాన్ని విభజన అవసరమని భావించిన కేసీఆర్, 2001లో ఆ దిశగా నడక మొదలు పెట్టారు. మొదట్లో ఉద్యమాన్ని చిన్నస్థాయిలో ప్రారంభించినప్పటికీ, అతి తక్కువ కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పార్టీగా మారింది.

టీఆర్ఎస్ పార్టీ ప్రారంభం నుంచే తెలంగాణ ఉద్యమానికి మన్నించే దిశలో పనిచేసింది. కేసీఆర్ పాదయాత్రలు, దీక్షలు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి ద్వారా ఉద్యమాన్ని ముందుకు సాగించారు. ప్రతి గ్రామంలో ఉద్యమ జ్వాల రగిలించారు. తెలంగాణ భాష, సంస్కృతి, స్థానికతను ప్రాముఖ్యతనిచ్చి, తెలంగాణ బిడ్డలకు అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో ఉద్యమాన్ని నడిపించారు.

ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతోపాటు, స్థానిక నాయకులను ప్రోత్సహించారు. ఉద్యమ గీతాలు, జాతరల ద్వారా ఉద్యమాన్ని సామూహికంగా ప్రజలతో కలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులను ఆకర్షించడంలో టీఆర్ఎస్ పార్టీ ముందంజ వేసింది.

ఉద్యమ సమయంలో జరిగిన ముఖ్య ఘట్టాలను గమనిస్తేబీ 2009లో కేసీఆర్ దీక్షకు దిగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ప్రకటన చేసింది.హైదరాబాద్ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న నిర్ణయం, విభజనపై జరిగిన చర్చలు ఉద్యమానికి తీవ్రత తీసుకువచ్చాయి.పలు మరణాలు, త్యాగాలు ఉద్యమంలో చోటుచేసుకున్నాయి. 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ నాయకత్వం ప్రజలలో ఎనలేని విశ్వాసం తెచ్చింది. టీఆర్ఎస్ పార్టీ తొలి తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉద్యమం విజయవంతమయ్యిందన్న భావన ప్రజల్లో పార్టీకి ఎనలేని మద్దతును ఇచ్చింది.

తెలంగాణ ఏర్పడిన వెంటనే జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో గెలిచి అధికారాన్ని చేపట్టింది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ప్రజల్లో అభివృద్ధి ఆశలు, నియంత్రిత పాలనకు కొరత తీర్చే నేతగా ఆయన నిలిచారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించింది.చెరువుల పునరుద్ధరణ కోసం మిషన్ కాకతీయ,ఇంటింటికీ తాగునీరు అందించడం కోసం మిషన్ భగీరథ,గర్భిణీ స్త్రీలకు ప్యాకేజీ గా కె సి ఆర్ కిట్స్ , రైతులకు పెట్టుబడి మద్దతు ఇవ్వడం కోసం రైతు బంధు, రైతు బీమా పథకంబీకూతుళ్ల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించడం కోసం కళ్యాణ లక్ష్మి పథకం వంటివి అమల్లోకి తీసుకువచ్చింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం.

అంతే కాకుండా ప్రభుత్వ కార్యకలాపాలను కేంద్రీకరించి, పాలనను సమర్థవంతంగా నిర్వహించే ప్రయత్నం చేశారు. జిల్లా పునర్విభజన, పోలీస్ శాఖ విస్తరణ వంటి పలు సంస్కరణలు చేపట్టారు.

ప్రతి వర్గానికి మద్దతుగా పథకాలు రూపొందించడంలో ప్రభుత్వం ముందంజ వేసింది. విద్య, ఆరోగ్య రంగాల్లో నూతనంగా ఆసుపత్రులు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. రైతుల సంక్షేమం ముఖ్య లక్ష్యంగా తీసుకున్నారు.

2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధించింది. కాంగ్రెస్, బీజేపీ వంటి ప్రధాన ప్రతిపక్షాలపై స్పష్టమైన ఆధిపత్యాన్ని చూపింది. ప్రజల విశ్వాసం మరింత బలపడింది.కేటీఆర్, హరీష్ రావు వంటి నాయకులు కీలక శాఖల బాధ్యతలు స్వీకరించారు. పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించారు. పారిశ్రామిక అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారు. 2022లో టీఆర్ఎస్ పార్టీ పేరు మార్చి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మారింది. జాతీయ రాజకీయాల్లో పాల్గొనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. రైతుల సమస్యలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విమర్శలతో బీఆర్ఎస్ తన న్యాయబద్ధతను సమర్థించుకుంది.మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, ఒడిశా రాష్ట్రాల్లో పార్టీ విస్తరణకు ప్రయత్నించారు. అయితే ప్రజల్లో పెద్దగా స్పందన లేకపోవడం పార్టీకి ఊహించని పరిణామం అయింది.

పార్టీలో హరీష్ రావు, కేటీఆర్ మధ్య ఆధిపత్య పోరు, నేతల మధ్య సమన్వయ లోపం పార్టీకి లోపభూతంగా మారింది. సీనియర్ నేతల అసంతృప్తి పెరిగింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితపై వచ్చిన ఆరోపణలు పార్టీ ప్రతిష్ఠను బాగా దెబ్బతీశాయి. మీడియా అట్టడుగున ఆ వార్తలు రావడంతో పార్టీకి నెగెటివ్ ప్రచారం వచ్చింది.ఈటల రాజేందర్, జూపల్లి కృష్ణారావు వంటి కీలక నాయకులు పార్టీని వీడి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలలో చేరడం జరిగింది. తెలంగాణ ఉద్యమ సమయంలో బి ఆర్ ఎస్ కి మద్దతుగా నిలిచిన విజయశాంతి కూడా తర్వాత కాంగ్రెస్ లో చేరారు. ఇవన్ని పార్టీ బలహీనతకు సంకేతంగా మారాయి.

రైతులకు రుణ మాఫీ ఆలస్యం, ఉద్యోగ నియామకాల్లో నెమ్మదితనం, పేదలకు హౌసింగ్ పథకాల అమలులో నెమ్మదితనం పార్టీకి వ్యతిరేకంగా పని చేసింది.2023 ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం వల్ల బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. ఇది పార్టీ నాయకత్వానికి గట్టి గుణపాఠంగా నిలిచింది.

ఇప్పుడు 2025లో ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. గత విజయాలను ప్రజల్లో గుర్తు





చేస్తూ పార్టీని పునరుద్ధరించాలన్నది ప్రధాన ఉద్దేశం.

2023లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత, ప్రజా ఆశయాలకు మరింత దగ్గరగా ఉండటానికి కొత్త వ్యూహాలు రచిస్తోంది. ఇందులో ముఖ్యంగా ఓబీసీ (అనుకూల వెనుకబడిన వర్గాలు) సమీకరణం కీలకమైన పాత్ర పోషించనుంది.

తెలంగాణలో ఓబీసీ వర్గం సుమారుగా 45-50% ఓటింగ్ శక్తిని కలిగి ఉంది. ఈ వర్గం ఓట్లు ఏ పార్టీకి కలిస్తే, ఆ పార్టీకి గెలుపు అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. గత ఎన్నికల్లో ఓబీసీ ఓట్లు ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీకి దారితీశాయి. కానీ ఓబీసీ వర్గాల్లో తిరిగి విశ్వాసం చూరగొంటే, బీఆర్ఎస్ తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుంది.

ఓబీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించడం,ఓబీసీ సంక్షేమానికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టడం,ఓబీసీ విద్యార్థులకు సహకారం అందించడం,ఓబీసీ సామాజిక సంఘాలతో మైత్రి పెట్టుకోవడం వంటి చర్యల వల్ల బి ఆర్ ఎస్ ఈ వర్గానికి చేరువ కావొచ్చు.

పార్టీ వర్గాలలో, ముఖ్య పదవుల్లో ఓబీసీ లీడర్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. జిల్లా స్థాయి నుంచే నాయకత్వాన్ని ఎదగనివ్వాలి. చదువు, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి, అమలు చేయాలి. స్కాలర్షిప్లు, ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా యువ ఓబీసీ ఓటర్లను ఆకర్షించాలి.పెద్ద మొత్తంలో ఉన్న కమ్మరి, గౌడ్, వడ్ల రాజు, కుమ్మరి, మత్స్యకార వర్గాల సంఘాలతో బంధం పెంచుకోవాలి

2023 ఎన్నికల్లో ఓబిసి వర్గానికి బి ఆర్ ఎస్ పట్ల ఉన్న అసంతృప్తి కూడా బి ఆర్ ఎస్ ఓటమికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో ఈ దిశగా కూడా బి ఆర్ ఎస్ వ్యూహ రచన చేస్తేనే 2028 లో అధికారంలోకి వచ్చే అవకాసం ఉంటుంది.

మొత్తం మీద నాయకత్వాన్ని పునర్నిర్మించడం, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాల పై ఈ సభలో బి ఆర్ ఎస్ దృష్టి పెట్టబోతుంది. బీఆర్ఎస్ పార్టీ తన గత విజయాలను గుర్తు చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలి. యువత, మహిళలు, రైతుల మధ్య మద్దతు పెంచుకోవాలి.అలాగే ఓబిసి వర్గాన్ని తన వైపుకి వచ్చేలా బలంగా కృషి చేయాలి. అప్పుడే 2028 ఎన్నికల్లో గులాబీ జెండా తెలంగాణాలో రెపరెపలాడుతుంది.

# మతం మానవత్వాన్ని నేర్పాలి, మృగత్వాన్ని కాదు

**ననుబోలు రాజశేఖర్,**
**9885739808**

మనిషి మానవత్వాన్ని మరిచి, "నా మతం", "నా కులం", "నా దేవుడు" అనే అహంకారపు గోడలతో తనను తాను ఖైదు చేసుకున్నంతకాలం, ఉగ్రదాడులే కాదు, అంతర్గత కొట్లాటలు, విద్వేషాలు, సంఘర్షణలు కూడా జరుగుతూనే ఉంటాయి. మత గ్రంథాలు విశాల దృక్పథాన్ని బోధిస్తుంటే, వాటిని పాక్షికంగా, మిడిమిడి జ్ఞానంతో అర్థం చేసుకునే వారు మానవత్వాన్ని మరిచి విద్వేష మార్గాన పడతున్నారు. నిజానికి అన్ని మతాల మూలసారం మానవత్వమే. మతాల పేర్లు వేరు కావచ్చు, పద్ధతులు భిన్నంగా ఉండవచ్చు, కానీ వాటి తుది లక్ష్యం శాంతి, ప్రేమ, సమానత్వమే.

పంచభూతాలు %-% భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం %-% ఈ సృష్టిలోని అన్ని జీవరాశులకు ఒకే విధంగా పనిచేస్తున్నప్పుడు, వాటిని సృష్టించిన భగవంతుడు మాత్రం ఎలా వేరు వేరు అవుతాడు?. మనుషులతో పాటు ఈ ప్రకృతిలో హాయిగా జీవిస్తున్న ఇతర జీవులు ఏ మతాన్ని పాటిస్తున్నాయి?, ఏ దేవుడిని పూజిస్తున్నాయి?. పంచభూతాలు కుల, మత, ప్రాంత, దేశాలకు అతీతంగా సమస్త జీవరాశులకు సమానంగా తమ సేవలను అందిస్తున్నాయి. అదే కదా పంచభూతాల నుండి మనుషులు తెలుసుకోవలసిన జీవన సూత్రం,



పాటించవలసిన మానవత్వం. పంచభూతాల్లాగా భగవంతుడు కూడా అందరికి ఒక్కడేనన్న సత్యాన్ని అందరూ గ్రహించాలి. ఈ సత్యాన్ని అనుసరించినప్పుడు మనుషుల మధ్య ప్రేమ, సహనత, సహకారం సహజంగా పెరిగి మానవత్వం వికసిస్తుంది.

మతం మత్తులో మానవత్వాన్ని మరిచి మానవ మృగాల్లా తర్ఫీదు పొందిన కొంతమంది ఉగ్రవాదులు, 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీరులోని, పహల్ గ్రామ్ సమీపంలోని బైసారన్ లోయలో పర్యాటకులపై నిర్వహించిన పైశాచిక దాడిని, కేవలం కొంతమంది భారతీయులపై జరిగిన దాడిగా మాత్రమే చూడకూడదు, మొత్తం ప్రపంచ మానవత్వ విలువల పైన జరిగిన అనాగరిక దాడిగా ప్రపంచ దేశాలన్నీ చూడాలి. ఈ ఘటనను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవతావాదులందరూ తప్పక ఖండించాల్సిన అవసరం ఉంది. మనుషులను మానవత్వం లేని మృగాలుగా తయారు చేస్తున్న ఉగ్రవాద సంస్థలను సమర్థవంతంగా గుర్తించి, వాటిని మూలాలతో సహా నిర్మూలించగలిగినప్పుడే ఈ తీవ్రవాదాన్ని అణచివేయడం సాధ్యం. ఇది కేవలం దేశ భద్రతకు మాత్రమే కాదు, మన సార్వభౌమత్వానికి కూడా ఒక పెద్ద సవాల్.

ఈ ఘటనను కులం, మతం, ప్రాంతం అనే కోణాల్లో చూడకూడదు. ఇది అంతర్గతంగా మనలో మనం ఎద్దేవా చేసుకునే సందర్భం కాదు. ఉగ్రవాదం అనేది దేశ ప్రజలందరూ మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యతతో ఎదుర్కోవలసిన సమస్య. ఒక దాడి జరిగాక, కొన్ని రోజుల పాటు వార్తలలో ఆ ఘటన గర్జిస్తుంది. ఆపై అందరూ ఆ ఘటనను మర్చిపోతారు. ఈ పరిస్థితినే ఉగ్రవాదులు ఆశిస్తున్నారు. కానీ మనం మౌనంగా ఉంటే, మన శక్తిని వారికి రుచి చూపించకపోతే, మన భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ప్రతి ఒక్కరు జాగృతం కావాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు నిష్పక్షపాతంగా, విభేదాలు మరచి, సహృదయంతో కలిసికట్టుగా ఈ ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కొని నిర్మూలించవలసిన అవసరం ఉంది. త్వరలోనే మన భారత ప్రభుత్వం ఈ దాడికి బాధ్యులైన ఉగ్రవాదులను, వారికి తర్ఫీదిస్తున్న ఉగ్రవాద సంస్థలను పట్టుకుని, నిర్మూలించి, దేశ భద్రత వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని ఆశిద్దాం. మతం ఒక మార్గం మాత్రమే %-% గమ్యం మానవత్వమే.

# ఇస్కఫ్- 84 ఏళ్ళ శాంతి, స్నేహ పయనం

ఇస్కఫ్- ఓ అద్భుతమైన చరిత్ర. మానవాళి గమ్యంలాగా బాసిల్లిన సోవియట్ యూనియన్ పైన జర్మనీ నియంత హిట్లర్ విరుచుకుపడిన ఆ దారుణ కాలాన్ని రెండో ప్రపంచ యుద్ధంగా తలుచుకుంటాం. సోవియట్ పైన హిట్లర్ దాడి జరిపిన రోజునే మన జాతీయ నాయకుల్లోను, కమ్యూనిస్టు నాయకుల్లోను పెద్ద కలవరం. సోవియట్ ప్రజలకు సంఘీభావంగా 1941, జూన్ 22 న కోల్ కత్తా కేంద్రంగా ఏర్పడిన ఫ్రెండ్స్ అఫ్ సోవియట్ యూనియన్ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇస్కస్, ఆ తర్వాత ఇస్కఫ్ గా రూపాంతరం చెందినా భవిష్యత్తు పట్ల ఆశాభావం, ప్రజాశక్తి పైన అపార నమ్మకం కోల్పోలేదు. ఇస్కఫ్ ఉజ్వల చరిత్ర తడిమి చూస్తే సన్నటి నీటి గలగలల సంగీతమేదో వినిపిస్తోంది. కరిగిపోయిన 84 సంవత్సరాల శాంతి, స్నేహ, సంస్కృతీ సంబంధాల పయనం గుర్తుకు వస్తుంది.

"ఫ్రెండ్స్ అఫ్ సోవియట్ యూనియన్"కు విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ ప్యాట్రన్ గా వున్నారు. స్వామి వివేకానందా సోదరుడు భూపేంద్ర నాథ్ దత్త అధ్యక్షుడు. ఈయన మామూలు మనిషి కాదు. 1921లోనే కొమింటర్న్ లో చేరేందుకు మాస్కో వెళ్లి భారత దేశ పరిస్థితులపై ఒక పరిశోధన పత్రాన్ని వ్లాదిమీర్ లెనిన్ కు సమర్పించిన విప్లవకారుడు. ప్రముఖ కమ్యూనిస్టు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ఎస్.కే. ఆచార్య కార్యదర్శులుగా ఫ్రెండ్స్ అఫ్ సోవియట్ యూనియన్ ఆరంభమైంది. పండిట్ జవహర్లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ లాంటి పలువురు జాతీయ నాయకులు శుభాకాంక్షలు పంపి సంస్థ పురోగతిని ఆకాంక్షించారు. స్థాపన జరిగిన నెల తర్వాత కలకత్తా టౌన్ హాలులో ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే (శాస్త్రవేత్త) అధ్యక్షతన తొలి సభ పెద్ద ఎత్తున జరిగింది. ఉత్తరాలు, ఫోటో ప్రదర్శనలు, సినిమాల ద్వారా సోవియట్ సంస్కృతీ భారత ప్రజలకు తెలియచేసే ప్రయత్నాలు విస్తృతంగా జరిగాయి. 1944లో జరిగిన ఒక సమావేశంలో విజయలక్ష్మి పండిట్ అధ్యక్షోపన్యాసం ఇవ్వగా, కవికోకిల సరోజినీ నాయుడు, భారత అణు కార్యకలాపాల పితామహుడు హోమీ జహంగీర్ బాబా, గణితం, గణాంకాలు, భాషా శాస్త్రం, చరిత్ర, జన్యు శాస్త్రాల్లో నిష్ణాతుడు అయిన శాస్త్రవేత్త దామోదర్ ధర్మానంద కోశాంబి (డి.డి. కోశాంబి) లాంటి పలువురు ప్రముఖులు హాజరు అయ్యారు. 1947 ఏప్రిల్ 2న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన ఏషియన్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ విజయవంతానికి ఫ్రెండ్స్ అఫ్ సోవియట్ యూనియన్ ఎంతో కృషి చేసింది. జాతీయత, అంతర్జాతీయతల మేళవింపుతో ఈ సంస్థ ఇండో సోవియట్ దేశాల మధ్య సంబంధాల కృషి చేస్తూ ఈ ఆశయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ముంబైకి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ ఏ.వి. బాలిగా మార్చ్, 14, 1952న ఇస్కస్ అంటే ఇండో సోవియట్ కల్చరల్ సొసైటీ స్థాపించారు. ముంబైలోని సుందర్ భాయ్ హాలులో మొదటి నేషనల్ కౌన్సిల్, సమావేశం, భారత సోవియట్ సంయుక్త సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. డాక్టర్ ఏ.వి. బాలిగా సంస్థాపక అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్లో మాత్రం ఇస్కస్ రెండేళ్ల తర్వాత విజయవాడలో జరిగిన 1954, జూన్ 11న జరిగింది. మద్రాస్ రాష్ట్ర శాసన సభకు నెల్లూరు ఎమ్మెల్యే ఖండవల్లి కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఇస్కస్ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ ఏ.వి. బాలిగా (1904-1964) సభను ప్రారంభించారు. సోవియట్ సంస్కృతీ మండలి ప్రతినిధి స్తెపాన్ శుమ్దకో ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. జాతీయ ఉద్యమం నేపథ్యంగా "అతడు- ఆమె" నవల రచయిత ఉప్పల లక్ష్మణరావు (1898-1985) ఇస్కస్ తొలి అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. తర్వాత మన రాష్ట్రం లో పద్మావతి శాస్త్రి (సిపిఐ హైదరాబాద్ అప్పటి నగర కార్యదర్శి అంలోక్ రామ్ భార్య), గూడవల్లి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీకృష్ణ, కే. సుబ్బరాజు (1950-2021) లాంటి ఎందరో సంస్థ అభివృద్ధి కోసం కృషి చేశారు. సోవియట్ యూనియన్ లో కమ్యూనిస్ట్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఇస్కస్, 1993లో భారత సాంస్కృతిక స్నేహ సహకార సంఘం (ఇస్కఫ్)గా మార్పు చేసుకుని అన్ని దేశాలతో స్నేహ, సాంస్కృతిక సంబంధాల కోసం, ప్రపంచ శాంతి కోసం, క్షీణ సంస్కృతీకి వ్యతిరేకంగాను విస్తృత కృషి చేస్తోంది. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్కఫ్ అధ్యక్షునిగా టి.ఎస్. సుకుమారన్, ప్రధాన కార్యదర్శిగా కాగితాల రాజశేఖర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్. నరసింహులు నాయకత్వం వహిస్తున్నారు. అఖిల భారత స్థాయిలో ఒడిశాకు చెందిన బిజయ్ కుమార్ పదిహారి ప్రధాన కార్యదర్శిగా, ఏక ధ్రువ ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులు రోజు రోజుకీ కీలకంగా మారుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారంలోకి రాగానే చేస్తున్న ప్రకటనలు, తీసుకుంటున్న చర్యలు ప్రపంచంలో ఉద్రిక్తతలు పెంచుతున్నాయి. రాజకీయాలతో సంబంధం లేకుండా అమెరికాలో '50501 గ్రూప్' ఇచ్చిన పిలుపునకు అమెరికాలోని 50 రాష్ట్రాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి "హాండ్స్ ఆఫ్"అనే నినాదంతో జరిపిన ప్రదర్శనలు చూస్తే ఎంతటి వారైనా ప్రజల అభిప్రాయానికి తలవొగ్గక తప్పదని రుజువు అవుతుంది. అమెరికా విధానాలకు వ్యతిరేకంగా ఇంత పెద్ద ఎత్తున అక్కడి ప్రజలే వీధుల్లోకి రావడం శుభ పరిణామం. ప్రజల చైతన్యంతోనే ఏ మార్పులైనా వస్తాయని ఇస్కఫ్ ప్రగాఢ విశ్వాసం.పురోగమనం సాధించాలంటే యుద్ధాల ద్వారా కాదని, శాంతి, పరస్పర గౌరవం, సంభాషణల ద్వారా మాత్రమే వీలు పడుతుంది.భవిష్యత్ తరాలకు ఇది ఒక ప్రమా దకరమైన భూమి అవ్వకూడదంటే యుద్ధాలు లేని ప్రపంచం, ప్రజా సంస్కృతీ, కళల అభివృద్ధి కోసం జరిగే కృషిలో ఇస్కఫ్ ముందు పీఠిన నిలబడుతుంది. సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రతీరమై, సంపద మొత్తం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైన వేళ, మతతత్వం రాజ్యాధికారమై ప్రజాతంత్ర ఉద్యమాలకు, మానవ సంబంధాలకు కొత్త అర్థాలు చెపుతున్నవేళ భారత సాంస్కృతిక స్నేహ సహకార సంఘం చేయాల్సిన కృషి ఎంతో ఉంది. ఒకనాడు మన కళలు జాతీయోద్యమాన్ని, సంస్కరణోద్యమాన్ని, అభ్యుదయ భావాలను ప్రజలకు చేరువ చేసేందుకు కీలక పాత్ర పోషించాయి. మన మీద సాంస్కృతికంగా ముప్పేట దాడి జరుగు తుంది. ఈ తరుణంలో తన చారిత్రక బాధ్యత నిర్వర్తిస్తున్న ఇస్కఫ్ ను బలపరచాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

-కె. రాజశేఖర్ 9948317270

# బిజినెస్

## గురుగ్రామ్‌లో హ్యుందాయ్ ఎకోగ్రామ్

హర్యానాలోని గురుగ్రామ్ నడిబొడ్డున హ్యుందాయ్ రూపొందించిన ఎకోగ్రామ్, మెట్రోపాలిటన్ నగరాల్లో వ్యర్థ పదార్థాల నిర్వహణ సమస్యలకు HMIF యొక్క స్థిరమైన సమాధానం. యూనిట్ బయోగ్యాస్ ప్లాంట్ మరియు మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ రూపంలో పర్యావరణ అనుకూలమైన చొరవ, పల్లపు ప్రదేశాలలో ముగిసే వ్యర్థాలను గణనీయమైన మొత్తంలో ఆదా చేస్తుంది. అక్టోబర్ 2022 నుండి అమలులో ఉంది, ఈ సదుపాయం వ్యర్థాలను రీసైకిల్ చేయడానికి ప్రోత్సహించడానికి వ్యర్థాలను రీసైకిల్ చేస్తుంది. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ గురుగ్రామ్ మద్దతుతో, ఆర్ డబ్ల్యూఏలు, కార్పొరేట్ కార్యాలయాలు మరియు వాణిజ్య సముదాయాలతో కూడిన 20 బల్క్ వేస్ట్ జనరేటర్ల నుండి తడి మరియు పొడి చెత్తను సేకరిస్తారు. సేకరించిన వ్యర్థాలు తదుపరి ప్రాసెసింగ్ కోసం సంబంధిత అధికారులు మరియు ఎంజిని ఎంపానెల్ ఏజెన్సీల సమన్వయంతో సదుపాయానికి రవాణా చేయబడతాయి. ఈ సదుపాయం బయోగ్యాస్ను ఉత్పత్తి చేయడానికి తడి వ్యర్థాలను ప్రాసెస్ చేస్తుంది, ఇది విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఉపయోగించబడుతుంది మరియు పొడి వ్యర్థాలను క్రమబద్ధీకరిస్తుంది, ఆపై వాటిని రీసైక్లింగ్ కోసం అగ్రిగేటర్లకు ఇవ్వబడుతుంది.



## రెడ్ మీ ఏ5 విడుదల




బెంగుళూరు : టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్ అయిన రెడ్ మీ ఇండియా, ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్ రంగంలో ఒక ముందడుగు అయిన రెడ్ మీ ఏ5 లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. 120 హెడ్జెస్ అధిక-రిఫ్రెష్-రేట్ డిస్ప్లే, 32 ఎంపి ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్ మరియు మృదువైన ప్రాసెసర్‌ని కలిగి ఉన్న రెడ్ మీ ఏ5 అధునాతన ఫీచర్లను కోరుకునే వినియోగదారులకు లీనమయ్యే మరియు సమర్థవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. డిజైన్, విశ్వసనీయత మరియు వాడుకలో సౌలభ్యంపై దృష్టి సారించి, పరికరం రాజీ లేకుండా రోజువారీ స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని పెంచుతుంది. లాంచ్‌పై వ్యాఖ్యానిస్తూ, మీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూజ్ శర్మ మాట్లాడుతూ, "ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్ నుండి వినియోగదారులు ఏమి ఆశించవచ్చో దాని సరిహద్దులను నెట్టడంలో మా కొనసాగుతున్న నిబద్ధతను రెడ్ మీ ఏ5 ప్రతిబింబిస్తుంది. సెగ్మెంట్ యొక్క అతిపెద్ద మరియు సున్నితమైన 120 హెడ్జెస్ డిస్ప్లేతో, ఇది అపూర్వమైన విజువల్ ఫ్లూయిడిటీతో కూడిన కొత్త స్థాయిని అందిస్తుంది. ఏఐ-ఆధారిత కెమెరా మరియు రోజంతా బ్యాటరీ, షియోమీలో వినియోగదారులు పనితీరు లేదా ఫీచర్‌లపై రాజీ పడాల్సిన అవసరం లేదని పరికరం నిర్ధారిస్తుంది-దీనిపై ఎక్కువగా ఆధారపడే వారి చేతుల్లోకి శక్తివంతమైన, నమ్మదగిన సాంకేతికతను తీసుకువస్తామన్నారు.

## ఇండియన్ ఆయిల్‌తో హ్యుందాయ్ మోటార్ అవగాహన ఒప్పందం



భారతదేశం యొక్క గ్రీన్ హైడ్రోజన్ రంగాన్ని అభివృద్ధి చేయడానికి HMIL యొక్క రోడ్ మ్యాప్‌లో ఈ అవగాహన ఒప్పందం ఒక భాగం. HMIL ఒక హ్యుందాయ్ నెక్సో హైడ్రోజన్ ఫ్యూయెల్ సెల్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను ఇండియన్ ఆయిల్‌కి సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం అందజేస్తుంది. HMIL మరియు IndianOil భారతీయ పరిస్థితులలో వాస్తవ-ప్రపంచ పరీక్షల ద్వారా 2 సంవత్సరాలలో హైడ్రోజన్ FCEV యొక్క దీర్ఘాయువు మరియు కార్యాచరణ విశ్వసనీయతను అంచనా వేస్తాయి. HMIL మరియు ఇండియన్ ఆయిల్ ప్రైవేట్ వినియోగాన్ని అనుకరిస్తూ, నిర్వహణ మరియు నిర్వహణ ఖర్చులను నిర్ణయించడానికి యాజమాన్యం యొక్క మొత్తం ఖర్చు (TCO) అంచనాను కూడా నిర్వహిస్తాయి. గుర్గావ్ భారతదేశంలోని ప్రముఖ స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ను రతదేశంలో హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ వాహనాలను భారీగా వినియోగించే సాధ్యాసాధ్యాలను అన్వేషించడానికి భారతదేశపు అతిపెద్ద ఇంధన సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. MOUలో భాగంగా, HMIL భారతీయ రోడ్లపై వాస్తవ-ప్రపంచ పరీక్షలను నిర్వహించడానికి ఒక హ్యుందాయ్ నెక్సో హైడ్రోజన్ ఎఫ్‌సిఈవీని ఇండియన్ ఆయిల్‌కు అప్పగించింది. హోల్ టైమ్ డైరెక్టర్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ ఉన్సూ కిమ్ మాట్లాడుతూ, "భారతదేశపు అగ్రగామి స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్‌గా, భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న సాంకేతికతతో కొత్త ఆవిష్కరణలు చేయాలనేది మా దృఢ సంకల్పం. భారత ఇంధన రంగంలో అగ్రగామి అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా, ప్రపంచంలోని హైడ్రోజన్ సెల్ టెక్నాలజీని కలపడం లక్ష్యంగా పెట్టుకున్నాము. గ్రీన్ హైడ్రోజన్‌ని ఒక పరివర్తన శక్తి వనరుగా అన్‌లాక్ చేయడానికి, దానిని అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన మరియు స్థిరంగా ఉండేలా చేయడానికి, ఈ సహకారం "రాబోయే కాలంలో ప్రత్యామ్నాయస్థిరమైన ఇంధన వనరుగా హైడ్రోజన్ సంభావ్యతను ప్రదర్శించడంలో కీలకమైన దశగా" ఉపయోగపడుతుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## 28న ఏథర్ ఎనర్జీ లిమిటెడ్: ప్రారంభ పబ్లిక్ ఆఫర్




ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ ("కంపెనీ") తన ఈక్విటీ షేర్ల ముఖ విలువ ₹1 ("ఈక్విటీ షేర్లు") యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ("ఆఫర్")ని ఏప్రిల్ 28, 2025 సోమవారం నాడు ప్రారంభించాలని ప్రతిపాదించింది. శుక్రవారం, ఏప్రిల్ 25, 2025. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ బుధవారం, ఏప్రిల్ 30, 2025.ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ప్రతి ఈక్విటీ షేరుకు 304 నుండి ఈక్విటీ షేరుకు 321కి నిర్ణయించబడింది. ఆ తర్వాత కనీసం 46 ఈక్విటీ షేర్లు మరియు 46 ఈక్విటీ షేర్ల గుణిజాలకు బిడ్లు వేయవచ్చు. ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లో 26,260 మిలియన్ల ("తాజా ఇష్యూ") వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ మరియు 980,000నుండి సంజయ్ 000 వరకు ఉన్న షేర్‌హోల్డర్ల ద్వారా 11,051,746 ఈక్విటీ షేర్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. స్వప్నిల్ బబన్ లాల్ జైన్ ద్వారా 980,000 ఈక్విటీ షేర్లు ("ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్స్" కలిసి), 6,003,460 వరకు ఈక్విటీ షేర్లు, 2,634,514 వరకు ఈక్విటీ షేర్లు అమ్మకానికి ఉంచుతారు.

## నిజామాబాద్‌లో అశోక్ లేలాండ్ కొత్త ఎల్‌సివి




నిజామాబాద్ 5: హిందూజా గ్రూప్ యొక్క ప్రతిష్టాత్మక భారతీయ సంస్థ మరియు దేశంలోని ప్రముఖ వాణిజ్య వాహన తయారీదారులలో ఒకటైన అశోక్ లేలాండ్, నేడు నిజామాబాద్లో కొత్త లైట్ కమర్షియల్ వెహికల్ డీలర్షిప్‌ను ప్రారంభించింది. ఇది తెలంగాణ రాష్ట్రంలో నాల్గవ LCV డీలర్షిప్. డీలర్ నెట్‌వర్క్‌కు తాజాగా చేర్చబడిన ఖుషి ట్రక్స్, నిజామాబాద్ లోని మారుతి అరీనాకు ఎదురుగా హైదరాబాద్ రోడ్డులో వ్యూహాత్మకంగా 3S (సేల్స్, సర్వీస్ మరియు స్పేర్స్) సౌకర్యాన్ని నిర్వహిస్తోంది.
మెరుగైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన ఈ అత్యాధునిక సౌకర్యం, అధునాతన సాధనాలు, ఏడు అంకితమైన శీఘ్ర-సేవా బేలు మరియు ఆధునిక మౌలిక సదుపాయాలతో అమర్చబడి ఉంది. ఈ డీలర్ షిప్ అశోక్ లేలాండ్ యొక్క పూర్తి శ్రేణి LCV ఉత్పత్తులను అందిస్తుంది.
అశోక్ లేలాండ్ ఎల్‌సివి బిజినెస్ హెడ్, విప్లవ్ షా మాట్లాడుతూ, "తెలంగాణ మాకు కీలకమైన మార్కెట్. ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం పట్ల సంతోషంగా ఉన్నాము. మా అసాధారణ సేవల పట్ల మేము చాలా గర్వపడుతున్నాము, మా కస్టమర్లలో దాదాపు 70% మంది వారంటీ వ్యవధి తర్వాత కూడా మా వర్క్‌షాప్‌లను సందర్శిస్తూనే ఉన్నారు. అసాధారణమైన కస్టమర్ అనుభవాన్ని అందించాలనే మా లక్ష్యంలో ఈ కొత్త డీలర్ షిప్ మరొక మైలురాయి" అని అన్నారు.

## అక్షయ తృతీయ కోసం మియా జాయ్ ఆఫ్ గిఫ్టింగ్



అక్షయ తృతీయ అనేక శక్తివంతమైన ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలతో పాటు వస్తుంది-పంజాబ్‌లోని బైసాఖీ, బెంగాల్లోని పొయిలా బైసాఖ్, కేరళలోని విషు లేదా తమిళనాడులోని పుతాండు, ఈ సంవత్సరం సంప్రదాయం, సమృద్ధి మరియు పవిత్రమైన కొత్త శక్తి భావనతో నిండి ఉంది. ఇది అర్థవంతమైన హావభావాలు, సంతోషకరమైన క్షణాలు మరియు జాయ్ ఆఫ్ గిఫ్టింగ్ సీజన్. మియా సేకరణ ఈ వేడుకల స్ఫూర్తిని సున్నితమైన పూల మూలాంశాలు, ప్రకాశవంతమైన వజ్రాలు మరియు బహుముఖ డిజైన్లతో ప్రతి క్షణాన్ని బహుమతిగా భావించేలా చేస్తుంది. మీరు సాంస్కృతిక మైలురాయిని గుర్తించినా, కొద్దిగా స్వీయ-ప్రేమతో మునిగిపోయినా లేదా ఒకరి రోజును ప్రకాశవంతంగా చేసేలా చేసినా, స్టైల్‌గా జరుపుకోవడానికి మీ సంకేతం.
అక్షయ తృతీయ స్ఫూర్తిని సంగ్రహించి, ఈ ఐదు అసాధారణ ఆభరణాలతో అందరినీ ఆశ్చర్యపరిచేలా మెరిసే షాపింగ్ అడ్వెంచర్ను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండండి.

## స్ప్రైట్ కొత్త యాడ్‌లో కపిల్ శర్మ, అనురాగ్ కశ్యప్




ఇండియా : స్ప్రైట్, ఐకానిక్ నిమ్మ మరియు లైమ్ రుచిగల పానీయం, దాని బ్లాక్ బస్టర్ ప్రచారం 'జోక్ ఇన్ ఎ బాటిల్'లో మరో హాస్యభరితమైన మలుపుతో నవ్వుల పండుగగా మళ్లీ వచ్చి చేరింది.
జెన్ Z హాస్యం మరియు పాప్ సంస్కృతికి అనుగుణంగా రూపొందించిన ఈ ప్రచారంలో, స్ప్రైట్ అనూహ్యమైన జంట - హాస్య భరితమైన వ్యాఖ్యలతో నవ్వులు పంచే కపిల్ శర్మ మరియు చిత్ర దర్శకుడు అనురాగ్ కశ్యప్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. ఈ TVC కమర్షియల్ చమత్కారం, వినోదం మరియు విశేషంగా ఉల్లాసకరమైన సమాహారంతో తయారై, ఇది చల్లగా మరియు వినోదభరితంగా ఉండటానికి, స్ప్రైట్-స్టైల్ అంటే ఏమిటో బలోపేతం చేస్తుంది.
ఈ ప్రచారం గురించి కపిల్ శర్మ మాట్లాడుతూ, "స్ప్రైట్ జియాబ్ ఎల్లప్పుడూ సరదాగా ఉంటుంది, మరియు అది ప్రతి సారి ప్రేక్షకులను ఆశ్చర్యపరచడం నాకు నిజంగా ఇష్టం. అనురాగ్‌తో కలిసి ఈ యాడ్‌ను చిత్రీకరించడం, స్ప్రైట్‌ను సినిమాతో కలపడం లాంటి అనుభూతి - ఊహించని కోణంలో, పూర్తిగా వెరైటీగా జరిగింది! ప్రతి ఒక్కరూ స్ప్రైట్ బాటిల్‌ను స్కాన్ చేసి, ఆ నవ్వుల అనుభూతిని ఆస్వాదించాలని ఆతృతగా ఉన్నాను," అని అన్నారు.

## 7 కొత్త ఐటిసి హొటల్స్ ప్రారంభానికి సిద్ధం



న్యూఢిల్లీ : 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్త హొటల్ సంతకాలు మరియు ఓపెనింగ్‌ల శ్రేణిని సంతరించుకున్న ఫార్చ్యూన్, ఐటిసిక్క హొటల్ గ్రూప్‌లోని సభ్యుడు మరో విజయవంతమైన విస్తరణ సంవత్సరాన్ని పూర్తి చేసింది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు మరియు గేట్‌వే గమ్యస్థానాలలో ఉన్న కొత్త ప్రాపర్టీలు బ్రాండ్ ఉనికిని మరింత బలోపేతం చేస్తాయి, ప్రత్యేకించి అధిక స్థాయి నుండి మిడ్ మార్కెట్ కేటగిరీలో టైర్ 2 మరియు టైర్ 3 మార్కెట్‌లు. ఫార్చ్యూన్ భారతదేశం అంతటా పహల్గామ్, పూరి, చెన్నై, కాండోలిమ్ (గోవా), పాలంపూర్ (హిమాచల్ ప్రదేశ్), ఏక్తా నగర్ (గుజరాత్)లో 6 కొత్త హొటల్లను ప్రారంభించింది మరియు నేపాల్ లో భక్తపూర్ లో తన 1వ అంతర్జాతీయ హొటల్ ను ప్రారంభించింది. కొత్త సంతకాలు గోవా, కోల్‌కతా, చెన్నై, రిషికేశ్, ఇండోర్, భీమ్‌తాల్, ముక్తేశ్వర్, గోరఖ్ పూర్, మొహాలి, సూరత్ మరియు అయోధ్య నగరాల్లో ఫార్చ్యూన్ బ్రాండ్ విజిబిలిటీ మరియు ఉనికిని పెంచుతాయి. ఐటిసి హొటల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ చద్దా మాట్లాడుతూ, "మేము ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలోకి అడుగుపెట్టినప్పుడు, మేము స్థిరమైన వృద్ధి మరియు ఆతిథ్యంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. భారతదేశం మరియు నేపాల్‌లోని అభివృద్ధి చెందుతున్న మరియు స్థాపించబడిన హొటల్ మార్కెట్లలో మా కొత్త ప్రారంభాలు మరియు సంతకాలు ప్రకటించడం నిజంగా సంతోషకరమైన విషయం. ఈ కొత్త ప్రాపర్టీస్ లోని మా బృందాలు వ్యాపారం, విశ్రాంతి లేదా గమ్యస్థాన ఈవెంట్‌ల కోసం చిరస్మరణీయమైన బసలను సృష్టిస్తూనే ఉంటాయన్నారు.

## కరీంనగర్‌లో కైనెటిక్ గ్రీన్ కొత్త షోరూం




కరీంనగర్ : కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిటెడ్ సొల్యూషన్స్, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహనాల తయారీ సంస్థ, తెలంగాణలోని కరీంనగర్లో తన కొత్త ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల డీలర్షిప్ -రామ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఎల్‌ఎల్‌పి-ను ప్రారంభిస్తున్నట్లు గర్వంగా ప్రకటించింది. కొత్త డీలర్షిప్ కరీంనగర్ నగరంలోని అల్గునూరు హైదరాబాద్ రోడ్డులో ఉంది.
ఈ ప్రారంభోత్సవం, తెలంగాణలో కైనెటిక్ గ్రీన్ తన ఉనికిని విస్తరించేందుకు తీసుకున్న మరో కీలక అడుగు కాగా, బ్రాండ్ యొక్క గ్రీన్ మొబిలిటీ దిశగా ఉన్న దృఢమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. పంకజ్ శర్మ, 2-వీలర్ బిజినెస్ ప్రెసిడెంట్, కైనెటిక్ గ్రీన్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి 200 మందికి పైగా వినియోగదారులు హాజరయ్యారు. కార్యక్రమంలో కైనెటిక్ గ్రీన్ బృందం, ప్రభుత్వ అధికారులు, ఒపీనియన్ లీడర్లు మరియు స్థానిక వినియోగదారులు పాల్గొన్నారు.
వారు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వంటి గ్లోబల్ సమస్యలపై చర్చించి, ఎలక్ట్రిక్ వాహనాలు (EVలు) ఆ సమస్యల పరిష్కారంలో పోషించే కీలక పాత్రపై దృష్టి సారించారు. కేవలం పరిసరాల సంరక్షణే కాదు, భవిష్యత్ తరాల కోసం స్థిరమైన మరియు శుద్ధమైన మొబిలిటీ పరిష్కారాల అవశ్యకతను కూడా హాజరైన ప్రతినిధులు ప్రస్తావించారు.

## బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ క్లైమేట్‌సేఫ్




పూణే : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, దాని వినూత్నమైన పారామెట్రిక్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ - 'క్లైమేట్‌సేఫ్' ప్రారంభం గురించి ప్రకటించింది. వాతావరణ సంబంధిత ప్రమాదాలు పెరుగుతున్న తరుణంలో, వాతావరణ మార్పుల వల్ల గణనీయమైన ప్రభావానికి లోనైన వారికి ఆర్థిక రక్షణను అందించడానికి ఈ ప్రోడక్ట్ రూపొందించబడింది. పరిశ్రమలోనే మొట్టమొదటి క్లైమేట్ రిస్క్ పాలసీ అయిన ఈ ఇన్సూరెన్స్ ప్రత్యేకంగా రిటైల్ కస్టమర్లు, ఆఫీస్కు వెళ్లే వారు, ఆటో/టాక్సీ డ్రైవర్లు, రిటైల్ షాప్ యజమానులు, డెలివరీ ఏజెంట్లు, హోమ్ సర్వీస్ ప్రొఫెషనల్స్, గిగ్ కార్మికులు, ఇంట్లో నివాసించేవారు మరియు తీవ్రమైన వేడి, చల్లని గాలులు మరియు అత్యధిక వర్షపాతంతో సహా వాతావరణ సంబంధిత ప్రమాదాల కారణంగా వాతావరణ సంబంధిత ఆదాయ నష్టం లేదా పెరిగిన ఖర్చులను ఎదుర్కొనే వారి అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది.
క్లైమేట్‌సేఫ్ ప్రారంభ ప్రకటన సందర్భంగా మాట్లాడుతూ, బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సిఇఒ డాక్టర్ తపన్ సింఘేల్ ఇలా పేర్కొన్నారు, "వాతావరణ మార్పు ఇకపై పొంచి ఉన్న ముప్పు కాదు. ఇది మన రోజువారీ జీవితాలలో తరచుగా కనిపించే మరియు అనేక మార్గాల్లో ప్రభావితం చేసే వాస్తవం. ప్రతికూల వాతావరణంకారణంగా విమాన రద్దు నుండి లాజిస్టిక్స్లో ఆలస్యాలు, సప్లై చైన్లు మరియు రోజువారీ ప్రయాణాల వరకు, వాతావరణ సంబంధిత సంఘటనల వల్ల ఏర్పడే ఆర్థిక మరియు భావోద్వేగాల భారం క్రమంగా పెరుగుతోంది. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ వద్ద, ఇది నిర్ణయాత్మకంగా వ్యవహరించాల్సిన సమయం అని మేము నమ్ముతున్నాము.
మా కస్టమర్-ప్రాధాన్యత గల ఆలోచనా విధానం మరియు ఆవిష్కరణ యొక్క వారసత్వంతో, మేము భారతదేశంలో మొట్టమొదటి వాతావరణ రిస్క్ రక్షణ పాలసీ అయిన క్లైమేట్ సేఫ్ను ప్రవేశపెట్టాము. వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న అనిశ్చితత నుండి ఎన్నో జీవనోపాధులను రక్షించవలసిన అత్యవసరమైన మరియు పెరుగుతున్న అవసరానికి ఈ ప్రోడక్ట్ ఒక ప్రత్యక్ష ప్రతిస్పందన.
క్లైమేట్ సేఫ్ కేవలం ఒక పాలసీ మాత్రమే కాదు, అంతకంటే ఎక్కువ. వాతావరణం వలన ఏర్పడే అంతరాయాల నుండి ఉత్పన్నమయ్యే ఆర్థిక నష్టాల నుండి ప్రజలను రక్షించడానికి ఇది ఒక నిబద్ధత. రేపటి సవాళ్లను నేడే ఎదుర్కోవడం ద్వారా, పెరుగుతున్న ఈ వాస్తవాన్ని స్థితిస్థాపకత మరియు మనశ్శాంతితో ఎదుర్కోవడానికి మేము వ్యక్తులకు బలాన్ని అందిస్తున్నాము."
క్లైమేట్‌సేఫ్ ఇన్సూరెన్స్ త్వరిత ఆర్థిక ఉపశమనాన్ని అందిస్తుంది, ఎందుకంటే ముందుగా నిర్వచించబడిన ట్రిగ్గర్ల ఆధారంగా ఆటోమేటిక్ చెల్లింపులు త్వరిత ఆర్థిక మద్దతును అందిస్తాయి, తక్షణ అవసరాలను నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది తక్కువ నిర్వహణ ఖర్చుల ద్వారా సాంప్రదాయక ఇన్సూరెన్స్ కంటే సరసమైన ధరలో లభిస్తుంది.
ఈ ప్రక్రియ అవాంతరాలు-లేనిది, ఇది వివిధ కస్టమర్ అవసరాలకు ఒక గొప్ప ఎంపికగా నిలుస్తుంది. అన్నారు.

తిరుపతిలో సహజ వాయువు

## పైప్‌లైన్ బద్దలు చేస్తే కఠిన చర్యచలు



తిరుపతి : తిరుపతి, అవిలాల గ్రామంలోని టెలిఫోన్ కాలనీలో థింక్ గ్యాస్ (గతంలో AG&P ప్రథమ్ అని పిలిచేవారు) వేసిన సహజ వాయువు పైప్‌లైన్ ఇటీవల తృతీయ పక్షం నీటి పైప్‌లైన్ కనెక్టివిటీ కోసం చేసిన తవ్వకం పనుల సమయంలో జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా దెబ్బతింది. ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగింది, దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై అధికారికం గా ఫిర్యాదు చేసింది. ప్రస్తుత ఐపీసీ సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం ఈ తరహా అనధికార నష్టం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ. 25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరం. 63ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ భూగర్భ సహజ వాయువు పైప్‌లైన్ మౌలిక సదుపాయా లను తిరుపతి జిల్లాలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్వర్క్కు అధికారిక సంస్థ అయిన థింక్ గ్యాస్ వేసింది. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభిం చేలా చూసుకుంది.

## య డిజైన్ & టెక్నాలజీ మేళవింపుతో, గోద్రెజ్ సెక్యూరిటీ




హైదరాబాద్: భారీగా వృద్ధి చెందుతున్న తెలంగాణ సెక్యూరిటీ సొల్యూషన్స్ మార్కెట్లో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటూ గోద్రెజ్ ఎంటర్ ప్రైజెస్ గ్రూప్‌లో భాగమైన సెక్యూరిటీ సొల్యూషన్స్ వ్యాపారవిభాగం సరికొత్త ప్రీమియం, టెక్-ఆధారిత హోమ్ లాకర్లను ప్రవేశపెట్టింది. ఇటు కన్స్యూమర్ అటు ఇనిస్టిట్యూషనల్ సెగ్మెంట్లలో అగ్రగామిగా కొనసాగుతున్న కంపెనీ, హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా తన కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.
"నేడు సెక్యూరిటీ అంటే రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, మారుతున్న జీవన విధానాలకు అనుగుణంగా ఉండే ఇంటెలిజెంట్ సొల్యూషన్స్ అందించడం ద్వారా వినియోగదారులకు మరింత సాధికారత కల్పించే విషయంగా మారింది. పట్టణీకరణ వేగవంతం అవుతుండటం, సెక్యూరిటీతో పాటు కళాభిరుచికి కూడా ప్రాధాన్యం పెరుగుతుండటం వంటి అంశాల నేపథ్యంలో హైదరాబాద్ లాంటి మార్కెట్లలో హోమ్, ఇనిస్టిట్యూషనల్ సెక్యూరిటీ విభాగంలో సరికొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సాంప్రదాయ సేఫ్‌కీపింగ్‌కి మించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండే సరికొత్త ఆవిష్కరణలతో, వినూత్న సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా ఈ అవకాశాలను గోద్రెజ్ అందిపుచ్చుకుంటోంది. పట్టణ, సెమీ-అర్బన్ వినియోగదారుల అవసరాలను తీర్చే విధంగా మా లేటెస్ట్ స్మార్ట్ హోమ్ లాకర్లను డిజైన్ చేశాం. ఇందులో బయోమెట్రిక్ యాక్సెస్ నుంచి అలారం సిస్టంలవరకు పలు ప్రత్యేకతలు ఉన్నాయి. తెలంగాణ మాకు చాలా ముఖ్యమైన మార్కెట్‌గా ఉంటోంది. పటిష్టమైన రిటైల్, డిజిటల్ వ్యూహాలతో ఇక్కడ మరింతగా విస్తరించడమనేది, స్థానికంగా అన్ని వర్గాలవారికి అనువైన ఇంటెలిజెంట్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌ను మరింతగా అందుబాటులోకి తేవడంపై మా నిబద్ధతను తెలియజేస్తుంది" అని గోద్రెజ్ ఎంటర్ ప్రైజెస్ గ్రూప్‌లో భాగమైన సెక్యూరిటీ సొల్యూషన్స్ బిజినెస్ విభాగం బిజినెస్ హెడ్ Mr. పుష్కర్ గోఖలే తెలిపారు.

## నికాన్.ఎడ్ 5 - 'ట్రూలీ టుగెదర్




న్యూఢిల్లీ : నికాన్ ఇండియా ప్రైవేట్.ఇల. న్యూ ఢిల్లీలోని ఈరోస్ హొటల్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో Z5II, దాని సరికొత్త పూర్తి-ఫ్రేమ్ మిర్రర్ లెస్ కెమెరాను ఆవిష్కరించడం ద్వారా ఇమేజింగ్‌లో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. సృజనాత్మక ప్రయాణాన్ని మెరుగు పరచడానికి రూపొందించబడింది, కొత్త Z5II అధునాతన సాంకేతికతతో ప్రొఫెషనల్-స్థాయి పనితీరును మిళితం చేస్తుంది, ఏ సెట్టింగ్‌లో నైనా ఔత్సాహిక మరియు అనుభవ జ్ఞులైన సృష్టికర్తలకు వీడియోగ్రఫీ మరియు ఫోటోగ్రఫీలో మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ, నికాన్.ఎడ్ 5 -పరిచయంతో మరోసారి ప్రొఫెషనల్-గ్రేడ్ ఫోటోగ్రఫీ ప్రమాణాలను మెరుగుపరుస్తుంది, అగ్రశ్రేణి ఆవిష్కరణలను అందరు సృష్టికర్తలకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది.
ఈ కెమెరా వీడియోగ్రాఫర్‌లు మరియు ఫోటోగ్రాఫర్‌లకు సాధికారత కల్పించేందుకు మా నిబద్ధతను కలిగి ఉంది. ఆటో ఫోకస్, అద్భుతమైన తక్కువ-కాంతి సామర్థ్యాలు మరియు ఎన్- రా, ఎన్‌లాగ్ వంటి అధునాతన వీడియో ఫార్మాట్‌ల కోసం కెమెరా మద్దతు డైనమిక్ షూటింగ్ పరిసరాలకు ఆదర్శంగా నిలిచింది, Z5II ప్రతి ఫ్రేమ్‌లో ఫ్లెక్సిబిలిటీ మరియు పనితీరును కోరుకునే హైబ్రిడ్ సృష్టికర్తల కోసం రూపొందించబడిందన్నారు.

## డెలివరీ భాగస్వాములకు అమెజాన్ ఉచిత ఆరోగ్య పరీక్షలు




దేశ వ్యాప్తంగా2025 చివరి నాటికి వరుస వైద్య శిబిరాల ద్వారా 80,000 మందికి పైగా డెలివరీ అసోసియేట్‌లకు ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు చేయిస్తామని అమెజాన్ ఇండియా ప్రకటించింది. తమిళనాడు, ఢిల్లీ ఎన్ సీఆర్ ప్రాంతాలలో ఇప్పటికే నాలుగు శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రారంభించిన ఈ ప్రయత్నంతో డెలివరీ అసోసియేట్ లు, డెలివరీ భాగస్వాముల ఆరోగ్యం మరియు భద్రత పట్ల అమెజాన్ నిబద్ధతను చాటిచెబుతుంది. ఈ వైద్య శిబిరాలను మార్ష్ మరియు కేర్ ఇన్సూరెన్స్ నిర్వహిస్తుండగా, కంటి పరీక్షలు, దంత పరీఓలు, బీఎంఐ (BMI) అసెస్మెంట్‌లు మరియు జనరల్ ఫిజిషియన్ సంప్రదింపులు వంటి అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తుంది. డెలివరీ అసోసియేట్‌లు, డెలివరీ భాగస్వాములు అమెజాన్ చివరి మైలు డెలివరీ స్టేషన్లలో ఏర్పాటు చేసే ఏదైనా శిబిరంలో ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు రుజువును దాఖలు చేయడం ద్వా"డెలివరీ అసోసియేట్ లు, డెలివరీ భాగస్వాముల శ్రేయస్సుకు మద్దతుగా భారతదేశం వ్యాప్తంగా సమగ్రతతో కూడిన వైద్య శిబిరాలను ప్రారంభించడం మాకు గర్వకారణం" అని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ కరుణ శంకర్ పాండే తెలిపారు. ఈ ప్రయత్నం అమెజాన్, వారి డెలివరీ సర్వీస్ భాగస్వామికి మధ్య దృఢమైన ప్రయోజనాల ప్యాకేజీని బలోపేతం చేస్తుంది. ఇందులో ఇప్పటికే గ్రూప్ మెడిక్లెయిమ్, గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ఉన్నాయి. మా డెలివరీ స్టేషన్లకు నివారణ ఆరోగ్య సంరక్షణను నేరుగా తీసుకురావడం ద్వారా, చివరి మైలు కార్యకలాపాలకు వెన్నెముకగా ఉన్న 80,000 డెలివరీ అసోసియేట్‌లు, డెలివరీ భాగస్వాములకు అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నాము" అని వివరించారు.రా ఈ సేవలను పొందవచ్చు.

# గుజరాత్‌లో భారీ ఆపరేషన్.. 1000 మంది అక్రమ వలసదారులు అదుపులోకి..!

అహ్మదాబాద్: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. వలసదారులపై ప్రత్యేక నిఘా పెట్టాయి. ఈ క్రమంలోనే గుజరాత్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 1000 మందికిపైగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా తప్పుడు ధ్రువపత్రాలతో రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘవి వెల్లడించారు.
శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి రాష్ట్రంలోని పలు నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు.
ఇందులో భాగంగానే అహ్మదాబాద్‌లో 890 మందిని, సూరత్‌లో 134 మందిని అదుపులోకి తీసుకున్నట్లు హోంమంత్రి తెలిపారు. వీరంతా పశ్చిమ బెంగాల్‌లో సరిహద్దులు దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అక్కడ ఫోర్జరీ ప్రతాలు పొంది దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లినట్లు తెలిపారు.
"వీరిలో చాలా మంది డ్రగ్స్, మానవ అక్రమ రవాణా వంటి నేరాల్లో అనుమానితులుగా ఉన్నారు. ఇటీవల నలుగురు బంగ్లాదేశీయులను అరెస్టు చేయగా.. వారిలో ఇద్దరు అల్‌ఖైదా స్లీపర్ సెల్స్‌తో కలిసి పనిచేస్తున్నట్లుగా గుర్తించాం.



ఈ క్రమంలోనే తాజాగా భారీ ఆపరేషన్ చేపట్టాం. వీరందరి పత్రాలను పరిశీలించిన తర్వాత.. త్వరలోనే దేశం నుంచి పంపిస్తాం" అని హర్ష్ సంఘవి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో పాక్ జాతీయులు ఎవరైనా ఉంటే.. కేంద్రం తీసుకున్న నిబంధనల ప్రకారం వారు కూడా వెంటనే గుజరాత్‌ను వీడాలని స్పష్టం చేశారు. చట్ట వ్యతిరేకంగా దేశంలో ఉండే వారిపై న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ వలసదారులు వెంటనే పోలీసులకు లొంగిపోవాలని సూచించారు.

# 'యువతకు అపూర్వ అవకాశాలు అందిస్తాం

- రోజ్‌గార్ మేళా : 15వ ఎడిషన్ ఆరంభం
- వివిధ కేంద్ర ప్రభుత్వం విభాగాల్లోని నియామకాలు
- 51,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లేఖల అందజేత
- స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా అనేక చర్యలు చేపట్టాం
- దేశంలో అన్నింటా 'పెరిగిన మహిళల భాగస్వామ్యం'
- స్వయం సహాయక సంఘాలలో 10 కోట్ల మందికి పైగా మహిళల పనిచేస్తున్నారు
- నిరుద్యోగులను ఉద్దేశించి ప్రసంగడించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లోని నియామకాలకు 51,000 మందికి పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేసిన అనంతరం రోజ్ గార్ మేళా 15వ ఎడిషన్ ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ, ఆటోమొబైల్ మరియు పాదరక్షల పరిశ్రమలలో ఉత్పత్తి మరియు ఎగుమతులు కొత్త రికార్డులను సాధించాయని, భారీ సంఖ్యలో ఉపాధిని సృష్టించాయని అన్నారు. ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతూనే ఉండేలా తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం (ఏప్రిల్ 26, 2025) నొక్కి చెప్పారు.
కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లోని రిక్రూట్‌మెంట్లకు 51 వేలకు పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేసిన అనంతరం రోజ్‌గార్ మేళా 15వ ఎడిషన్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యువతకు ఇది అపూర్వమైన అవకాశాల తరుణమని అన్నారు. వర్చువల్ ఈవెంట్‌లో, అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నొక్కిచెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఆటోమొబైల్ మరియు పాదరక్షల పరిశ్రమలలో ఉత్పత్తి మరియు ఎగుమతులు కొత్త రికార్డులను నమోదు చేశాయని, భారీ సంఖ్యలో ఉపాధిని సృష్టించిందని శ్రీ మోదీ అన్నారు.
తన ప్రభుత్వం చేసిన వ్యత్యాసాన్ని ఉటంకిస్తూ, 2014కి ముందు 18 మిలియన్ టన్నుల నుండి 145 మిలియన్ టన్నులకు అంతర్గత జలాల ద్వారా నిర్వహించబడుతున్న కార్గో 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, అలాగే జాతీయ జలమార్గాలు ఐదు నుండి 110కి పెరిగాయని మరియు వాటి పొడవు 2,700 కి.మీ నుండి 5,000 కి.మీలకు పైగా ఉందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాలనూ కలుపుకొని పోవడంతోపాటు ప్రతి రంగంలోనూ మహిళల భాగస్వామ్యం పెరగడం ఒక పెద్ద ముఖ్యాంశమని ప్రధాన మంత్రి అన్నారు.
ఈ సంవత్సరం యుపిఎస్‌సి పరీక్షలో మొదటి ఐదుగురు టాపర్లలో ముగ్గురు మహిళలు, 90 లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాలలో 10 కోట్ల మందికి పైగా మహిళలు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఇన్నోవేషన్ రంగాల్లో భారతదేశం ఎదుగుదలకు యువత శక్తినిచ్చిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోదీ పేర్కొన్నారు.
ముంబయిలో జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) కూడా ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యువతకు పెద్ద అవకాశంగా నిలుస్తుందని ప్రధాని నొక్కి చెప్పారు. వారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు లీనమయ్యే మీడియాను కూడా అర్థం చేసుకుంటారు మరియు ఈ ఈవెంట్ డిజిటల్ కంటెంట్ రంగంలో కొత్త శక్తిని నింపుతుందని ఆయన అన్నారు.

# ఉగ్రవాదుల రహస్య స్థావరం ధ్వంసం

**పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం**



పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు.. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని సెడోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్ర పన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. నాటి నుంచి భద్రతా దళాలు వారి ఆచూకీ కోసం రాష్ట్రం అంతటా జల్లెడపడుతున్నారు. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి.

# భారత్‌లో భారీగా పెరిగిన ఉపాధి : ప్రపంచ బ్యాంకు నివేదిక

- మరిన్ని సానుకూల ధోరణులకు అవకాశం
- శ్రామిక శక్తిలో పెరిగిన మహిళల భాగస్వామ్యం
- స్వయం ఉపాధి కోసం ఆసక్తి చూపిస్తున్న మహిళా లోకం




న్యూఢిల్లీ : భారత్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినట్లు, ఉద్యోగాల వృద్ధిలో సానుకూల పవనాలు వీస్తున్నట్లు వీస్తున్నాయని, గ్రామీణ కార్మికులు, మహిళలు స్వయం ఉపాధి కోసం ఆసక్తి చూపిస్తున్నారని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. భారత్లో ఉద్యోగాలు, ఉపాధి, నిరుద్యోగం, పేదరికం అంశాలపై ప్రపంచ బ్యాంకు నివేదికను విడుదల చేసింది. ఇందులో కీలక విషయాలను వెల్లడించింది. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి దేశంలో పనిచేసే వయసులో ఉన్న జనాభా కంటే ఉద్యోగ వృద్ధి రేటు పెరిగిందని వివరించింది.
అలాగే శ్రామిక శక్తిలో మహిళలు భాగస్వామ్యం వృద్ధి చెందుతున్నట్లు పేర్కొంది. వరల్డ్ బ్యాంకు నివేదిక ప్రకారం, 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి దేశంలో ఉద్యోగ వృద్ధి పెరిగింది. ముఖ్యంగా మహిళల్లో ఉపాధి రేటు పెరిగింది.
పట్టణ నిరుద్యోగంలో కూడా గణనీయమైన తగ్గుదల ఉందని వరల్డ్ బ్యాంకు తన నివేదికలో పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పట్టణ నిరుద్యోగం 6.6 శాతానికి పడిపోయిందని తెలిపింది. ఇది 2017-18 తర్వాత నమోదైన అత్యల్ప నిరుద్యోగిత రేటు అని వెల్లడించింది. 2018-19 తర్వాత మొదటిసారిగా ఎక్కువ మంది పురుషులు ఉపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వలస వెళ్తున్నారని స్పష్టం చేసింది.
"గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో ఎక్కువగా ఉపాధిని పొందుతున్నారు. ఇది దేశవ్యాప్తంగా ఉపాధి విధానాల్లో మార్పును సూచిస్తుంది. దేశంలో యువత నిరుద్యోగం 13.3 శాతంగా ఉంది. ఉన్నత విద్య పూర్తి చేసిన వారిలో నిరుద్యోగ రేటు ఇంకా చాలా ఎక్కువగా ఉంది. యువ నిరుద్యోగులు 29 శాతం మంది ఇప్పటికీ జాబ్స్ కోసం వేచి చూస్తున్నారు. వ్యవసాయేతర వేతన ఉద్యోగాల్లో 23 శాతం మాత్రమే అధికారికమైనవి. ముఖ్యంగా గ్రామీణ కార్మికులు, మహిళలు స్వయం ఉపాధి కోసం ఆసక్తి కనబరుస్తున్నారు. ఉద్యోగాలు చేయడం కంటే సొంతంగా వ్యాపారం చేసేందుకు, స్వయం ఉపాధికి ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది" అని - ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది
ఉపాధి విషయంలో మహిళలు మెరుగుపడినప్పటికీ, వారిపై అసమానతలు మాత్రం తగ్గలేదని వరల్డ్ బ్యాంక్ తెలిపింది. మహిళా ఉద్యోగ రేటు 31 శాతానికి చేరుకుందని, కానీ వేతన ఉద్యోగాల్లో మహిళల కంటే పురుషులు 234 మిలియన్లు ఎక్కువగా ఉన్నారని పేర్కొంది. అలాగే దేశంలో ఉన్న పేదరికాన్ని కూడా నివేదికలో ప్రపంచ బ్యాంకు ప్రస్తావించింది. "2011-12లో భారత్లో ఐదు అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాలైన ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, బంగాల్, మధ్యప్రదేశ్లో 60శాతం మంది పేదరికంలో ఉన్నారు. 2022-23 నాటికి 54 శాతానికి తగ్గారు" అని వరల్డ్ బ్యాంకు పేర్కొంది.

# పాక్ హ్యాకర్లతో ముప్పు.. భారత్ అలర్ట్



పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. దీంతో ఇరు దేశాలు దౌత్య సంబంధాల విషయంలో కీలకనిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పాక్ హ్యాకర్లతో ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు ప్రకటించడంతో భారత్ అప్రమత్తమైంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ ఆధారిత హ్యాకర్లు ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో భారత ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు తమ సైబర్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసుకోవా లని అధికారులకు సూచించింది. ఇందుకోసం సైబర్ హైజీన్‌స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్(SoPs)ను అనుసరించాలని, అనధికార యాక్సెస్, డేటా ఉల్లంఘనలను నివారించడానికి బలమైన రక్షణ చర్యలను అమలు చేయాలని సూచించింది. గతంలో ఇదేవిధంగా పాక్ హ్యాకర్లు జీ20 (G20) వెబ్‌సైట్‌ను హ్యాక్ చేయడానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇదేవిధంగా పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన కొద్దిసేపటికే పాక్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడ్డారని అధికారులు వెల్లడించారు. దీనిపై ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) ఒక అంతర్గత నివేదికను రూపొందించిందని.. పాక్ పన్నుతున్న ఈ వ్యూహంలో భాగంగా దేశంలోని ముఖ్యమైన మౌలిక సదుపాయాల వ్యవస్థలపై సైబర్ దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం పాకిస్థాన్‌కు చెందిన హ్యాకర్ గ్రూప్ ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హోమ్‌పేజీపై సైబర్ దాడి చేసిందని అధికారులు పేర్కొన్నారు. అధికారిక పేజీ ఓపెన్ చేసినప్పుడు అందులో పహల్గామ్‌దాడికి సంబంధించిన చిత్రాలతో పాటు ఉగ్రవాదుల చిత్రాలు..'మిమ్మల్ని హ్యాక్ చేశామనే' సందేశాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు వస్తున్నట్లు తెలిపారు. ఇది కేవలం సైబర్ నేరంగా మాత్రమే కాకుండా, భారతీయ సంస్థలను అస్థిరపరిచే లక్ష్యంతో పన్నిన యుద్ధ వ్యూహం గా భావిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# మావోయిస్టులపై కర్రెగుట్టల్లో భారీ ఆపరేషన్

- 5 రోజుల కాల్పుల్లో 38 మంది మృతి
- ఆపరేషన్ నిలిపివేయాలని, పౌర హక్కుల సంఘాలు డిమాండ్

రాయ్పూర్ : మావోయిస్టులను పూర్తి స్థాయిలో అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు కర్రెగుట్టల అడవుల్లో గత 5 రోజులుగా కొనసాగిస్తున్న ఆపరేషన్ మరింత ఉత్కంఠ రేపుతోంది. మావోయిస్టులు భారీగా తలదాచుకున్నారనే సమాచారంతో, దాదాపు 20 వేల మంది భద్రతా సిబ్బందితో గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. అటవీ ప్రాంతంలో సుమారు 1000 మందికి పైగా మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం రావడంతో, భద్రతా బలగాలు అడవిని జల్లెడ పడుతున్నారు. ఇటీవల ఈ ఆపరేషన్లో డ్రోన్‌లు, హెలికాప్టర్‌లు రంగంలోకి దిగి మావోయిస్టులపై బాంబుల వర్షం కురిపించినట్లు వార్తలు వస్తున్నాయి.

**ఐదు రోజుల కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం**

ఈ భారీ ఆపరేషన్లో ఇప్పటి వరకు సుమారు 38 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా వర్గాలు అంచనా వేస్తున్నాయి. మావోయిస్టుల బలంపైన భారీ దెబ్బ పడ్డప్పటికీ, కొన్ని చోట్ల వారు తీవ్ర ప్రతిఘటన కూడా చూపుతున్నట్లు తెలుస్తోంది.

**కాల్పులపై పౌర హక్కుల సంఘాల ఆగ్రహం**

అయితే ఈ కాల్పుల పట్ల పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా స్పందించాయి. మావోయిస్టులపై జరుపుతున్న ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, హన్మకొండలో అత్యవసర సమావేశం నిర్వహించాయి. భద్రతా బలగాల దాడుల వల్ల పలు గ్రామాల్లో సాధారణ ప్రజల జీవితాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయంటూ సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. పౌర హక్కుల నేతలు, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపే దిశగా కేంద్రం, రాష్ట్రాలు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. "కాల్పులు కాదు.. చర్చలే పరిష్కారం" అని వారు స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ తీరుపై పెరుగుతున్న విమర్శలు**

గతంలోనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా, దేశం నుంచి మావోయిస్టులను



పూర్తిగా నిర్మూలించేది తాను అనే వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కర్రెగుట్టల్లో జరుగుతున్న ఎన్కౌంటర్లు ఆ వ్యాఖ్యల నేపథ్యాన్ని మరింత హైలైట్ చేస్తున్నాయి.
మరోవైపు, మావోయిస్టు నేతలు ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధత చూపిన నేపథ్యంలో, ఇలా ఎన్కౌంటర్లు జరపడం ఎంతవరకు న్యాయమన్న చర్చలు ముమ్మరవుతున్నాయి. మావోయిస్టులకు శాంతి మార్గం చూపించకుండా, వారిపై మౌలిక హక్కులను ఉల్లంఘిస్తూ కాల్పులు జరపడం ప్రజాస్వా మ్య విధానాలకు విరుద్ధమని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇరాన్ నౌకాశ్రయంలో భారీ పేలుడు

**400 మందికిపైగా గాయాలు**



టెహ్రాన్: ఇరాన్‌లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత నగరమైన బందర్ అబ్బాస్ సమీపంలోని రజేయీ నౌకాశ్రయంలో భారీ పేలుడు సంభవించింది. ఈ క్రమంలోనే ఘటనాస్థలంలో మంటలు చెలరేగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనలో దాదాపు 406 మంది గాయపడ్డారని నేషనల్ ఎమర్జెన్సీ ఆర్గనైజేషన్ ప్రతినిధి తెలిపినట్లు పేర్కొంది. ప్రమాదానికి గల కారణాలు ప్రస్తుతానికి తెలియరా లేదని అధికారులు చెప్పారు. అయితే, పోర్టులోని కంటెయినర్ల నుంచి పేలుడు సంభవించినట్లు భావిస్తున్నామని తెలిపారు. పేలుడు అనంతరం దట్టమైన పొగలు వెలువడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఘటనాస్థలం నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలో భవనాల అద్దాలు ధ్వంసమైనట్లు నెటిజన్లు చెబుతున్నారు. పేలుడు ధాటికి ఓ భవనం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఇదిలా ఉండగా.. రజేయీ ఓడరేవులో ప్రధానంగా కంటెయినర్ల కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. ఏటా 80 మిలియన్ టన్నుల సరకు ఎగుమతి, దిగుమతి అవుతుంది. స్థానికంగా చమురు ట్యాంకులు, పెట్రోకెమికల్ సౌకర్యాలు ఉన్నాయి.

# ట్రంప్- జెలెన్‌స్కీ భేటీ

**సానుకూలంగా సాగిన చర్చలు!**



వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేం దుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమయినట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు.. ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారు చర్చించినట్టు.. ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి.

**మరోసారి మాస్కోకు ట్రంప్ ప్రతినిధి..!**

అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటి సారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ..ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈసమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ స్పందిస్తూ.. కార్యక్రమంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని..అంతకు మించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్ క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతి ఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తు న్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

ఏం జరిగినా ఎదుర్కొంటాం

# పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని



ఇస్లామాబాద్: జమ్ముూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు.
ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. "పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం" అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు.
ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. "భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.
ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

# మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు

**తాత్కాలిక వీసాపై వెయ్యి మంది!**



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే, మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఇందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు. "నా అంచనా ప్రకారం.. రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యి మంది ఉన్నారు. వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారు" అని మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడించారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్‌లోనే ఉంటున్నారని అన్నారు. కొందరు వివాహం చేసుకోగా.. మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నా రని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చినవారు ఏప్రిల్27లోగా వెళ్లిపోవాలని సూచించామని యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటుందన్నారు. ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందని పేర్కొన్న భారత్.. మన దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

# దేశంపై సొంత పౌరుల జోకులు.. పాక్ నవ్వుల పాలు



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి మాట్లాడుతూ.. సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపిం చారు. భారత్ తమకు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుందని మరో నేత హెచ్చరించారు. కాగా వారి మాటలపై స్పందిస్తూ పాక్ నెటిజన్లు తమ ప్రభుత్వంపై అసంతృప్తిని తెలిపేలా జోకులు పేల్చుతున్నారు.
భారత్ తీసుకున్న పలు చర్యలపై ఓ నెటిజన్లు స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో నీళ్లు ఆగిపోయిన ఫొటోను షేర్ చేస్తూ.. "సబ్బు కళ్లల్లోకి వెళ్లింది..భారత్ నీళ్లు వదులు" అంటూ ఓ నెటిజన్ రాసుకొచ్చారు. పాకిస్థాన్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తూ.. ఓ నెటిజన్ పేపర్ బోర్డ్‌తో తయారు చేసిన ఫైటర్ జెట్ లాంటి నిర్మాణంతో తయారు చేసిన మోటార్ సైకిల్‌ను నడుపుతున్న పాక్ వ్యక్తి ఫొటోను షేర్ చేశారు.
అలాంటి మరికొన్ని కొన్ని సరదా మీమ్స్ ఇవి: 'మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం రోజూ చంపేస్తోంది. లాహోర్ తీసుకుంటారా? అరగంటలో అక్కడేమీ లేదని తిరిగి ఇచ్చేస్తారు'
'భారత్ పాకిస్థాన్‌ను స్వాధీనం చేసుకోవాలని అనుకుంటోంది. అదే జరిగితే ప్రజలపై డబ్బు ఖర్చు చేయడానికి, ప్రపంచ దేశాలను రుణ మాఫీలు చేయమని అడిగే అవసరం ఇక్కడి ప్రభుత్వానికి ఉండదు'.



## సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక దాడులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాటు సారా నియంత్రణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 అమలులో భాగంగా, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ విజయనగరం, శ్రీకాకుళం జిల్లా శాఖలు, ఒడిశా రాష్ట్రంలోని రాయగడ, గజపతి జిల్లాల్లోని సరిహద్దు గ్రామాల్లో భారీ స్థాయిలో ప్రత్యేక అంతర్రాష్ట్ర దాడులు నిర్వహించాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఒడిశా అధికారులతో కలిసి సంయుక్తంగా ఈ దాడులు కొనసాగాయి. ఈ నెలలో రాష్ట్రాల మధ్య సంయుక్త దాడులు జరగడం ఇది రెండోసారి. విజయనగరం డివిజన్‌లో రాయగడ జిల్లా సరిహద్దులో భారీ దాడులు జరిగాయి. పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల ఎక్సైజ్, పార్వతీపురం మన్యం పోలీసు, ఒడిశా ఎక్సైజ్ శాఖల నుండి 60 మంది సిబ్బంది పాల్గొన్నారు. సందుబడి, తంబలబాయి, పాంసత్ర గ్రామాల్లో ఈ దాడులు జరిపారు. డిస్ట్రిక్ట్ ఎక్సైజ్ అధికారులతో పాటు, ఈ ఎస్ టి ఎఫ్ బృందాలు, బి ఎం పి పి సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా ఉత్పత్తి కేంద్రాలను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత గగననిరీక్షణను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టారు. 6 ఆంధ్రప్రదేశ్ నుండి, 3 ఒడిశా నుండి మొత్తం 9 వాహనాలు ఉపయోగించారు. శ్రీకాకుళం జిల్లాలో, ఎనిమిది బృందాలు గా 37 మంది ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ బృందాలకు జిల్లా ఎక్సైజ్ అధికారి, ఇన్చార్జ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నేతృత్వం వహించారు. పొందూరు, అమదాలవలస, కోతూరు, పాతపట్నం, పాలాస, శ్రీకాకుళం స్టేషన్ల సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. మరోవైపు, ఒడిశా నుండి గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ నేతృత్వంలోని 40 మంది సిబ్బంది కూడా పాల్గొన్నారు. పార్లాఖేముండి, కాసినగర్ పోలీసు స్టేషన్ల బలగాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఎక్సైజ్ ఇంటెలిజెన్స్, ఏ పి ఆర్ ఫోర్స్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బృందాలు సింగుపురం, నేరేడిగూడ, సిరాడ, గురుసింగిగూడ గ్రామాల్లో దాడులు జరిపారు. విజయనగరం డివిజన్‌లో నాలుగు కేసులు నమోదు కాగా, ఇద్దరిని అరెస్ట్ చేశారు. 360 లీటర్ల బెల్లం ఊట, 7700 లీటర్ల ఇతర పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

# నింపుతాం

**● నేరుగా ఇబ్బందులు తెలుసుకుందామనే మీవద్దకొచ్చా ● ఫిషింగ్ హార్బర్ పూర్తి, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇతర సదుపాయాల కల్పన ● ప్రభుత్వ పాలసీలతో పైకొచ్చిన వారు పేదలకు చేయూతనివ్వాలి ● బుడగట్లపాలెం మత్స్యాకారులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మి దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ.... గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే వేటకు సులభతరం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యాకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.... మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థిక సాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం**

అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు... కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. అర్ధరాత్రి పూట వేటకు వెళ్తామని, తిరిగి సురక్షితంగా వస్తామో, రామో కూడా తెలియని పరిస్థితి అని మత్స్యకారులు వివరించారు. పట్టుకున్న చేపలు తీసుకొచ్చుకునేందుకు అవసరమైన సామాగ్రి, బాక్సులు కూడా లేవని, చిన్న పడవ కావడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తే తమతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు కూడా ఉపాధి పొందుతారని మత్స్యకారులు వివరించారు. బోట్లు అద్దెకు తీసుకున్న వారికే చేపలు విక్రయించడం వల్ల పడ్డ కష్టానికి ఫలితం దక్కడం లేదని అన్నారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే మార్కెట్ ఏర్పాటవుతుందని అన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఫిషింగ్ హార్బర్ పూర్తి చేసి, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతుందని ప్రశ్నించగా... ఇప్పుడు వచ్చేదానికంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. ఒక ముఖ్యమంత్రి తమ గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని మత్స్యకారులు సీఎంతో అన్నారు.

**ఆప్యాయంగా పలకరింపు**

అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. చేపలు ఎండబెట్టే విధానం, రోజువారీ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం... చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు.



ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలి. పేదలకు ప్రభుత్వ పథకాలు అందివ్వడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తాం. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది నా లక్ష్యం. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవు. అని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతరం మార్గదర్శులకు సీఎం చంద్రబాబు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

మా అమ్మనాన్న లేరు. మా అక్కకు 15 ఏళ్ల క్రితం పెళ్లైంది. కానీ రెండేళ్లకే మానసిక సమస్యను ఎదుర్కోవడం వల్ల ఆమెను భర్త వదిలేశారు. ప్రస్తుతం ఆమె, పిల్లలు మా వద్దే ఉంటున్నారు. నా భార్య బీఎస్సీ కంప్యూటర్ చేసింది. నేను, నా తమ్ముడు వేటకు వెళ్లి మా కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. 8 మందిమి కలిసి ఒకింట్లో ఉంటున్నాం. మా అక్కకు పెన్షన్ ఇప్పించింది.

గురివూడి శ్రీరామ మూర్తి : నేను ఉపాధ్యాయుడిగా పని చేసి రిటైర్డ్ అయ్యాను. ఈ ప్రాంతంలో డిగ్రీ, పీజీ, డిప్లమో, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులతో కాలేజీ పెట్టాం. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆలోచన. నేను 25 కుటుంబాలను దత్తత తీసుకుంటాను. అప్పన్న ఇంట్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి ఆయన భార్యకు నైపుణ్యం పెంచి మా వ్యవసాయ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా, ప్రోగ్రామర్‌గా అవకాశం కల్పిస్తాం. వారి పిల్లలను మా కాలేజీలో ఉచితంగా చదివిస్తాం.

పీవీఎస్ రామ్మోహన్ : నేను కూడా సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. 1995-2004 మధ్య సీఎం చంద్రబాబు ఐటీ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం చేపట్టారు. మేము అబ్రాడ్‌లో కంపెనీ పెట్టాం. 2018లో పైడి భీమవరంలో హెల్త్ కేర్ ఇండస్ట్రీ పెట్టాం. కోవిడ్ సమయంలో మా పరిశ్రమ ద్వారా ఆక్సిజన్ అందించాం. చంద్రబాబుకు మేం రుణపడి ఉన్నాం. మా పరిశ్రమ తరవున లచ్చుమ్మ కుటుంబానికి సాయం అందించడంతో పాటు 20 కుటుంబాలను దత్తత తీసుకుంటాం. మత్స్యాకారులకు టూల్ కిట్స్, బోట్స్, వారి పిల్లలకు చదవును అందించడంతో పాటు స్కాలర్ షిప్స్ అందిస్తాం.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత నోడలు అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు. ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు, ఆహారం, మరుగుదొడ్ల వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.

## ఏపీకి రూ.1121.50 కోట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం నిధులు తాజాగా విడుదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్తులు అలాగే గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేసింది కేంద్ర సర్కార్. ఇందులో భాగంగానే 1121.20 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది కేంద్ర సర్కార్. 2024 నుంచి 2025 సంవత్సరానికి గాను రెండో విడుదగా కేంద్రం నుంచి ఈ నిధులు విడుదలయ్యాయి. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇప్పటికే అమరావతి కోసం ప్రత్యేక నిధులు వస్తున్నాయి. ప్రతినెలా అన్ని రాష్ట్రాల కంటే ఏపీ ప్రభుత్వానికి ప్రత్యేక నిధులు కూడా కేటాయిస్తోంది మోడీ సర్కార్. అలాగే త్వరలోనే ఏపీలో మెట్రో ప్రాజెక్టును విస్తరణ చేయబోతోంది. ఇలా అన్ని విధాల మోడీ సర్కార్.. ఏపీకి సహాయపడుతోంది.

## సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని అరెస్ట్ అయ్యారు. ఆయనను నేడు విజయవాడలోని ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టగా మే 6వ తేది వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు.. దీంతో ఆయనను జిల్లా జైలుకు తరలించారు. కాగా, ఈ కేసులో ఏ1గా ఉన్న రాజ్ కసిరెడ్డి, ఏ8గా ఉన్న ఆయన తోడల్లుడు చాణక్యను అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఎ 6 గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని ఎపి సిట్ అధికారులు గత రాత్ర హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు..నేటి ఉదయం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎసిబి కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు.. కేసు డైరీని పరిశీలించిన న్యాయమూర్తి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసీకి అనుబంధ విభాగం ఎల్‌ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తీసుకున్నారు. అయితే వాటిని ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా అడుగులు సాగుతోన్నాయి. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించింది. కానీ అవి విఫలమయ్యాయి. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్‌ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంతలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు.

## భూకేటాయింపులపై సమగ్ర విచారణ

**● తిరుపతిలోని దివ్యరామం క్షేత్రంలో చెట్లు నరికేయడంపై విచారణకు ఆదేశం ● శేషాచలంలో ఫెన్సింగ్ ధ్వంసంపైనా నివేదిక కోరిన పవన్ కళ్యాణ్ ● సత్వరమే నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై తక్షణం నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. ఈ మేరకు పీసీసీఎఫ్ కు ఆదేశాలిస్తూ విచారణ చేసి సత్వరమే నివేదిక ఇవ్వాలన్నారు. షిరిడీ సాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేశారని, అటవీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి కేటాయింపులు జరిపారని వచ్చిన మీడియా కథనాలను ఉప ముఖ్యమంత్రివర్యులు పరిశీలించి అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు.

వన్యప్రాణుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి .

**సామాజిక మాధ్యమాల్లో వివరాలు చూసి స్పందించిన ఉప ముఖ్యమంత్రి**

తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్ వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో వన్యప్రాణులు దప్పిక కోసం, తిండి కోసం బయటకు వస్తూ ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వివరాలు చూసి ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్ కు తగిన మరమ్మతులు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. శేషాచలం పరిధిలో మానవ ఆవాసాలకు అనుసంధానం అయిన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీటి తొట్టెల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వన్యప్రాణుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శేషాచలం పరిధిలో ఉన్న కంచె పాడవడానికిగల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు.

**దివ్యారామం చెట్లు నరికేయడంపై సీరియస్**



తిరుపతిలో శేషాచలం అడవుల పరిధిలో అటవీ శాఖ అత్యంత సుందరంగా నిర్మించిన దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్లు నరికేయడంపై ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై పీసీసీఎఫ్ శ్రీ పి. చలపతిరావును విచారణ చేయాలని ఆదేశించారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.



## 5 నెలల్లో ఉప్పాడ ఫిషింగ్ హార్బర్

**● మత్స్యకారులకు అన్నివిధాలుగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది ● మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే వేట నిషేధ సమయంలో అందించే భృతిని రూ. 20 వేలకు పెంచాం ● 2018లో నాడు టీడీపీ ప్రభుత్వం రూ. 361 కోట్లతో ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌ను మంజూరు చేసిందన్న మంత్రి ● ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసిన మత్స్యకారులకు అంకితం ఇస్తాం ● ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన మంత్రి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాబోయే 5 నెలల్లో ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ ను పూర్తి చేసి మత్స్యకారులకు అంకితం చేస్తామని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం, అమీనాబాద్ నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ కు విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ ఎన్ వర్మ, స్థానిక కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారుల సమస్యలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అడిగి తెలుసుకోవడం జరిగింది..ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో 2018 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా రూ. 361 కోట్లతో ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ సమస్యలు - కారణాలతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ కాలవ్యవధి పూర్తయినప్పటికీ.. నేడు ఈ ఫిషింగ్ హార్బర్ ను పూర్తి చేయాలని సబ్ కాంట్రాక్టర్ గా ఉన్న కావ్య కృష్ణారెడ్డి గారు కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు.. ఈ ఫిషింగ్ హార్బర్ ను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు పూర్తి చేసి స్థానిక మత్స్యకారులకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్ ను పరిశీలించినప్పుడు ఒక వైపు నుంచి బ్యాక్ వాటర్ వచ్చే సందర్భంలో బోట్లకు తగలడంతో సమస్య ఉత్పన్నమవుతుందని గుర్తించమన్నారు.. దీని డిజైన్ లోనే లోపం ఉందని మంత్రి తెలిపారు.. వాతావరణంలో ఉన్న సమస్యల కారణంగా బ్యాక్ వాటర్ ఫోర్స్ గా వెనక్కి రావడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు.. ఏదీ ఏమైనప్పటికీ రాబోయే 5 నెలల్లో ఈ ఫిషింగ్ హార్బర్ ను పూర్తి చేసి తీరుతామని తద్వారా మత్స్యకార కుటుంబాలకు అంకితం ఇస్తామని మంత్రి తెలియజేశారు.. వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు రూ. 20,000 ఇస్తామని నాడు ముఖ్యమంత్రి చెప్పిన హామీని నెరవేర్చుకోవడం జరిగిందన్నారు.. ఈ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అత్యాధునిక బోట్ల మరమ్మత్తులకు, పార్కింగ్ సదుపాయం కూడా కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.. మత్స్యకారులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనోపాధి పొందేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు ఇక్కడ కల్పిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, మారిటైమ్ బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, ఇతర ఉన్నతాకారులు తదితరులు ఉన్నారు..ముఖ్యమంత్రి చిత్రపటానికి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా పాలాభిషేకం చేశారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ప్రభుత్వం అందించే భృతిని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలుకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, అమలు చేస్తున్న నేపథ్యంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎస్వీఎస్ఎస్ వర్మ ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, వారి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## ఏనుగు దాడిలో మృతి చెందిన వ్యక్తికి పరిహారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన 72 ఏళ్ల ఆర్.సిద్దయ్య అనే వ్యక్తి ఏనుగుల దాడిలో దుర్మరణం చెందాడు. సిద్దయ్య మృతికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరవున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**రెవిన్యు (భూసేకరణ) శాఖ**

**(చట్టం 30/2013 లోని 19 (1) లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)**

**కలెక్టర్/సంయుక్త కలెక్టర్/, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ ఫారం-7**

**రూఢీ ప్రకటన**

**గెజిట్ నెం. 07** **తేది: 22-04-2025**
**ఫైల్ నెం. సి/152/1/2024** **తేది: 21-04-2025**
**జిల్లా కలెక్టరు ఫైల్ నెం. జి/4251/2023** **తేది: 22-04-2025**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లాలో గుండాల మండలం, వెల్మజాల గ్రామములో విస్తీర్ణము ఎ.1.04 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-Phase-II 11L of 20L ARMC Right Main Canal Project నిర్మాణములో భాగముగా దిగువ చూసిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం, వెల్మజాల గ్రామములో విస్తీర్ణము ఎ.1.04 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-Phase-II 11L of 20L ARMC Right Main Canal Project నిర్మాణములో భాగముగా దిగువ చూసిన భూమి అవసరమైయున్నందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**షెడ్యూల్**

**గ్రామము :యాదాద్రి-భువనగిరి మండలము : గుండాల జిల్లా: వెల్మజాల**

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారుని తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్లు రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 321 / 1.04 | ఖుష్కి/ పట్టా | పల్లాల అయిలయ్య తండ్రి నర్సయ్య | పల్లాల అయిలయ్య తండ్రి నర్సయ్య | 0.32 | |
| | | పల్లాల రాఘవయ్య తండ్రి నర్సయ్య | పల్లాల రాఘవయ్య తండ్రి నర్సయ్య | 0.12 | చింత చెట్టు-1 |
| | | | **మొత్తం** | **1.04** | |

సెక్షన్ 15 ( కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన(డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణవలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, అ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళలనందు చూసుకోనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.56/LA-PP/ADVT/PUB/2025-26



# అనంత లోకాలకేగిన ఇస్రో ధ్రువతార

### దేశ అంతరిక్ష పరిశోధనలలో తరించిన డాక్టర్ కృష్ణ స్వామి కస్తూరి రంగన్ శాస్త్ర, విద్యా రంగాల్లో ఆయన సేవలు చిరస్మరణీయం

**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. గత కొన్ని నెలల నుంచి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శుక్రవారం ఉదయం బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్టు కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరి రంగన్కు ఇద్దరు కుమారులు ఉన్నారు. అంతిమ నివాళులర్పించేందుకు ఆయన భౌతిక కాయాన్ని 27న రామన్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో ఉంచనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే అత్యక్రియలు కూడా నిర్వహించనున్నారు. ఆతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆతని స్మృతులు నెమరేసుకుంటే....**

డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ (1940%-%2025) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్గా, భారత అంతరిక్ష పరిశోధనలను గణనీయంగా అభివృద్ధి చేసిన ప్రముఖ శాస్త్రవేత్త. 2025 ఏప్రిల్ 25న బెంగళూరులో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన జీవిత ప్రయాణం, ఇస్రోకు చేసిన సేవలు, భారత శాస్త్ర, విద్యా రంగాల్లో ఆయన పాత్ర ఆయనను చరిత్రలో చిరస్మరణీయుడిని చేసింది.

**బాల్యం –విద్య :**

డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ 1940 అక్టోబర్ 24న కేరళలోని ఎర్నాకులంలో జన్మించారు. ఆయన ఒక సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగారు. చిన్నతనంలోనే ఆయనకు విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి ఉండేది. పాఠశాల దశలో ఆయన గణితశాస్త్రం మరియు ఖగోళశాస్త్రంలో మెరుగైన ప్రతిభ కనబరిచేవారు. ఆయన విద్యాభ్యాసం బాంబే విశ్వవిద్యాలయంలో జరిగింది, అక్కడ భౌతికశాస్త్రంలో ఆయన బి.ఎస్సి. (ఆనర్స్), ఎం.ఎస్సి. పూర్తి చేశారు.ఆయనకు ఖగోళశాస్త్రంపై ఎక్కువ ఆసక్తి ఉండటంతో, అహ్మదాబాద్లోని ప్రఖ్యాత ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీలో డాక్టరేట్ చేసారు. ఆయన పరిశోధన ముఖ్యంగా గామా–రే, ఖగోళ శాస్త్రం మీద ఉండేది. అదే సమయంలో, ఖగోళ విజ్ఞానం మరియు అంతరిక్ష విశ్లేషణ మీద ఆయన అనేక పరిశోధనలు చేపట్టారు. ఆయన తొలి పరిశోధనలు భారత ఖగోళశాస్త్రానికి దిశానిర్దేశం చేశాయి.

**వ్యక్తిగత జీవితం**

కస్తూరిరంగన్ గారు ఎంతో వినయంగా, సమర్థంగా జీవించిన వ్యక్తి. ఆయన వ్యక్తిగత జీవితం కూడా ఆయన గొప్పతనాన్ని ప్రతిబింబించింది. ఆయన భార్య శాంతా కస్తూరిరంగన్ ఒక మంచి గృహిణి కాగా, కుటుంబాన్ని బాధ్యతగా చూసుకున్నారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు %-% ఒకరు ఇంజనీరింగ్ రంగంలో ఉన్నారు, మరొకరు వైద్య రంగంలో సేవలందిస్తున్నారు.

తన కుటుంబం పట్ల అంకిత భావంతో ఉండేవారు కస్తూరిరంగన్, పనిచేసే సమయాన్ని అత్యధికంగా వాడుకునేవారు. ఎన్నో ప్రయాణాలు, నిరంతర పరిశోధనలు, దేశ సర్వేలు చేస్తున్నప్పటికీ, కుటుంబానికి సమయం కేటాయించేవారు. కొన్ని సందర్భాల్లో ఆరోగ్య సమస్యలు ఎదురైనా, దృఢ సంకల్పంతో మళ్ళీ తన సేవలను కొనసాగించారు.

ఆయన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి కాగా, చదువుపై నమ్మకం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ఆయన, విద్యతో జీవితం మారుతుందని చిన్నతనం నుంచి నమ్ముతూ వచ్చారు. పరీక్షల సమయంలో ఆయన పడిన శ్రమ, పరిశోధనల కోసం గడిపిన రాత్రిపగలు, అన్నీ భారత శాస్త్రరంగాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన ఘటనలు.



**దేశ సేవ :**

ఇస్రో సేవల అనంతరం ఆయన రాజ్యసభ సభ్యుడిగా 2003 నుంచి 2009 వరకూ పనిచేశారు. ప్లానింగ్ కమిషన్ సభ్యునిగా, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ రాజస్థాన్, నిట్ యూనివర్శిటీలకు చాన్సలర్గా పనిచేశారు. 2020లో, జాతీయ విద్యా విధానం రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీకి ఆయన ఛైర్మన్గా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలో రూపొందిన విద్యా విధానం భారత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీసింది. ఇది ఒక సమగ్ర, సమతుల్య విద్యా విధానంగా అభివృద్ధి చేయబడింది. ఈ విధానం ద్వారా భారత విద్యా వ్యవస్థలో సమగ్రమైన మార్పులు చోటుచేసుకున్నాయి. స్కూల్ స్థాయిలో నుంచే కళలు, విజ్ఞానం సమన్వయించబడే విధంగా ఆయన ఆలోచనలు ఉండేవి.

## పురస్కారాలు

:ఆయనకు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. పద్మశ్రీ (1982), పద్మభూషణ్ (1992), పద్మవిభూషణ్ (2000) వంటి భారతదేశపు అత్యున్నత పురస్కారాలు ఆయనకు లభించాయి. శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు (1983), ఎం.పి. బిర్లా మెమోరియల్ అవార్డు (1997) వంటి శాస్త్రీయ పురస్కారాలు కూడా అందుకున్నారు. ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి “లెజియన్ డి’హొనర్” అవార్డు కూడా ఆయనకు లభించింది.



**శాస్త్రీయ రచనలు –పరిశోధనలు :**

కస్తూరిరంగన్ 200కి పైగా శాస్త్రీయ పత్రాలు ప్రచురించారు. అంతరిక్ష శాస్త్రం, ఖగోళ శాస్త్రం, ఉపగ్రహ అనువర్తనాలు వంటి రంగాల్లో ఆయన రచనలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఆయన రచనలు పరిశోధన విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలిచాయి.

**నివాళి**

డాక్టర్ కస్తూరిరంగన్ గారి జీవితం, త్యాగం, విజ్ఞానం ఈ దేశానికి శాశ్వత స్ఫూర్తి. ఆయన త్యాగం వల్లే ఈరోజు భారత అంతరిక్ష పరిశోధన అంతటి స్థాయికి చేరుకుంది. భారత శాస్త్రరంగంలో ఆయన పేరు వెన్నెలలా నిత్యం ప్రకాశిస్తూనే ఉంటుంది. కస్తూరిరంగన్ గారి ఆశయాలు భారత యువతలో నూతన విజ్ఞాన జ్వాలలు రగిలించాలి – ఇదే నిజమైన నివాళి.

**– తేజస్వి హైదరాబాద్**



## ఇస్రోలో ప్రస్థానం

ఇస్రోలో ఆయన ప్రయాణం ఒక శాస్త్రవేత్తగా ప్రారంభమైంది. భారతదేశపు తొలి భూమి పరిశీలన ఉపగ్రహాలు అయిన భాస్కర–%×% మరియు భాస్కర–%II% ప్రాజెక్టులకు ప్రాజెక్ట్ డైరెక్టర్గా పనిచేశారు. ఈ ఉపగ్రహాలు భారత అంతరిక్ష పరిశోధనలో ఒక మైలురాయిగా నిలిచాయి. ఈ రెండు ఉపగ్రహాలు భారతదేశం భూమిపై సమాచార సేకరణలో స్వయం సమర్థవంతంగా మారడానికి బలమైన పునాది వేశాయి.

ఆయన ఇన్ సాట్ , ఐ ఆర్ ఎస్ , మరియు జిసాట్ లాంటి అనేక ముఖ్యమైన ఉపగ్రహాలను పర్యవేక్షించి, వాటి విజయాల వెనుక నడిపించిన శక్తిగా నిలిచారు. ఇస్రో శాటిలైట్ సెంటర్ డైరెక్టర్గా పనిచేసే సమయంలో, ఇన్ సాట్ –2, ఐ ఆర్ ఎస్ –1ఏ , ఐ ఆర్ ఎస్ –1బి వంటి ఉపగ్రహాల రూపకల్పనకు ఆయన నేతృత్వం వహించారు. ఈ ఉపగ్రహాలు భారతదేశంలో సమాచార, వాతావరణ, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీశాయి. 1994లో ఇస్రో చైర్మన్గా నియమితులయ్యారు. 2003 వరకు ఈ పదవిలో కొనసాగారు. ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఇస్రో గణనీయమైన పురోగతిని సాధించింది. ఆయన నేతృత్వంలో పి ఎస్ ఎల్ వి (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్), జి ఎస్ ఎల్ వి (జియోసింక్రనస్ లాంచ్ వెహికల్) వాహనాల అభివృద్ధి జరిగింది.

ఇన్ సాట్ –3 సిరీస్ కమ్యూనికేషన్ ఉపగ్రహాలు భారత సమాచార వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. చంద్రయాన్–1 ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు కూడా ఆయన హయాంలోనే ప్రారంభమయ్యాయి. దీనివల్ల భారతదేశం చంద్రుడిపై అడుగుపెట్టే దిశగా ముందడుగు వేసింది.








### కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్

# మ్యాచ్‌కి వరుణుడి దెబ్బ

### ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చినట్టు ప్రకటన




ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. కేకేఆర్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ ముగిసిన అనంతరం వరుణుడు మ్యాచ్‌కు అంతరాయం కలిగించాడు. ఆ తర్వాత వర్షం తగ్గుముఖం పట్టడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభమవుతుందని అంతాభావించారు. కానీ మైదానం సిద్ధం చేసే సమయానికి వర్షం మళ్లీ ఎంట్రీ ఇచ్చింది. దీంతో అంపైర్‌లు మ్యాచ్‌ను రద్దు చేశారు.

దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్(83) టాప్ స్కోరర్‌గా నిలవగా.. ప్రియాన్ష్ ఆర్య(69), శ్రేయస్ అయ్యర్(25) రాణించారు. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ ఆరోరా రెండు వికెట్లు పడగొట్టగా.. వరుణ్ చక్రవర్తి, రస్సెల్ తలా వికెట్ సాధించారు.

**మ్యాచ్‌కు వర్షం అంతరాయం**

ఈడెన్ గార్డెన్స్ వేదికగా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించాడు. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి కేకేఆర్ వికెట్ నష్టపోకుండా 7 పరుగులు చేసింది.

**చెలరేగిన పంజాబ్ బ్యాటర్లు.. కేకేఆర్ ముందు భారీ టార్గెట్**

ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్(83) టాప్ స్కోరర్‌గా నిలవగా.. ప్రియాన్ష్ ఆర్య(69), శ్రేయస్ అయ్యర్(25) రాణించారు.

**పంజాబ్ రెండో వికెట్ డౌన్..** ప్రభుసిమ్రాన్ సింగ్ రూపంలో పంజాబ్ రెండో వికెట్ కోల్పోయింది. 83 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన సింగ్.. వైభవ్ ఆరోరా బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. 14.3 ఓవర్లకు పంజాబ్ స్కోర్: 160/2



### పాక్ తో క్రికెట్ రిలేషన్స్

# అన్నీ తెంచుకోవాలి

### మాజీ సారథి సౌరభ్ గంగూలీ



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నాడు. పాకిస్థాన్తో అన్ని క్రికెట్ సంబంధాలను భారత్ తెంచుకోవాలని తేల్చి చెప్పాడు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదన్న గంగూలీ, ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని పేర్కొన్నాడు. ఈ అంశంలో భారత్ తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించాడు.

ఇదిలా ఉండగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్తో అన్ని సంబంధాలు తెంచుకుంటంది భారత్. క్రీడల్లోనూ అదే పంథా కొనసాగుతోంది. ఇటీవల బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్తో ద్వైపాక్షిక సిరీసులను ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేశారు.

చివరగా 2008లో టీమ్ఇండియా పాకిస్థాన్కు వెళ్లింది. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి.

**స్పందించని పాక్ క్రికెటర్లు**

కశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. పాక్ క్రికెటర్ డానిష్ కనేరియా స్పందించి ఆ దేశ తీరును ఎండగట్టాడు. అయితే అతడు మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్పై అవాకులు చవాకులు పేల్చారు. టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలు చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు.

### తొలి బంతికే సిక్స్.. ఐపీఎల్ ఎంట్రీలోనే అదుర్స్..

# కట్‌చేస్తే.. ఏడాదికే కెరీర్ క్లోజ్






భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి కీలక సలహా ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత ఐపీఎల్ హా2025లో అరంగేట్రంతో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. తన ఐపీఎల్ కెరీర్‌లోని మొదటి బంతికే సిక్స్ కొట్టడంతో టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. ఐపిఎల్ 2025 మెగా వేలంలో వైభవ్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లు చెల్లించి జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

**ఐపీఎల్ కెరీర్‌ను సిక్స్‌తో ప్రారంభించిన బుడ్డోడు..**

అతి చిన్న వయసులోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ 14 ఏళ్ల బాలుడు టీం ఇండియా స్టార్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ బంతిని సిక్స్ కొట్టడం ద్వారా తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. చాలా మంది భారత దిగ్గజాలు ఈ చిన్నోడిపై ప్రశంసలు కురిపించాడు. చాలామంది అతన్ని టీం ఇండియా తదుపరి సూపర్ స్టార్ అని కూడా పిలుస్తున్నారు. అయితే, ఇప్పుడు దిగ్గజ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అతనికి ఒక కీలక సలహా ఇచ్చాడు.హా

**వైభవ్‌కు సెహ్వాగ్ కీలక సలహా..**

ఇది అతనికి ప్రారంభం మాత్రమే అంటూ సెహ్వాగ్ వైభవ్‌కు సలహా ఇచ్చాడు. ఈ ప్రారంభంతో వైభవ్ సంతోషంగా ఉ ండకూడదని అభిప్రాయపడ్డాడు. అతను ఎక్కువ కాలం ఆడాలని లక్ష్యంగా పెట్టుకోవాలంటూ సూచించాడు. ఇటీవల, క్రిక్‌బజ్‌లో మాట్లాడిన సెహ్వాగ్, 'మంచి ప్రదర్శనకు ప్రశంసలు అందుకుంటారని, బాగా రాణించనందుకు విమర్శలు వస్తాయని తెలుసుకోవాలి. మైదానంలోకి ప్రవేశిస్తే, ఎంతో కంట్రోల్‌గా ఉండాలి. ఒకటి లేదా రెండు మ్యాచ్‌లతో కీర్తి పొందిన చాలా మంది ఆటగాళ్లను నేను చూశాను. అప్పుడే వారంతా స్టార్ ప్లేయర్‌లు అయ్యారని భావిస్తే, అంతకన్నా పొరపాటు ఉండదు' అంటూ చెప్పుకొచ్చాడు.

**ఐపీఎల్ 2026 నుంచి తొలగిస్తే..**

విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోవాలని సెహ్వాగ్ వైభవ్‌ను కోరాడు. 'విరాట్ కోహ్లీని చూడు' అంటూ చెప్పుకొచ్చాడు. 'కోహ్లీ 19 సంవత్సరాల వయసులో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు 18 సీజన్లుగా ఆడుతున్నాడు. వైభవ్ ఈ లక్ష్యాన్ని మనసులో ఉ ంచుకోవాలి. కానీ, అతను తన మొదటి బంతికి సిక్స్ కొట్టి కోటి రూపాయలు సంపాదించడం వల్లే ఈ స్థానాన్ని సాధించానని అనుకుంటే, బహుశా అతను తరువాతి సీజన్‌లో ఆడలేకపోవచ్చు' అని హెచ్చరించాడు.

**తొలి మ్యాచ్‌లోనే హీరోగా..**

లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన తన తొలి ఐపీఎల్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 14 ఏళ్ల బాలుడు అంతర్జాతీయ బౌలర్లను ఎలా ఓడించాడో చూడొచ్చు. 20 బంతుల్లో 34 పరుగులు చేసి, రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో అలరించాడు. అయితే, ఆర్ సిబితో జరిగిన రెండో మ్యాచ్‌లో, అతను 12 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు ఐపిఎల్ హా2025లో ఇప్పటివరకు, వైభవ్ రెండు మ్యాచ్‌ల్లో 50 పరుగులు చేశాడు.

# 23 కోట్ల దండగ..

### వెంకటేష్ అయ్యర్ పరువు తీసిన టీమిండియా మాజీ బౌలర్






ఐపీఎల్ లో ఈ ఏడాది పలు ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ వరుస ఓటముల పరంపరం కనసాగిస్తోంది. ఐపీఎల్ చరిత్రలో మొదటిసారి ఆ జట్టు వరుసగా నాలుగు హెూం మ్యాచ్ లలో ఓడిపోయింది. ఎస్ఆర్హెచ్ హాబౌలర్ షమీ అరుదైన ఘనత సాధించాడు. తొలి బంతికే వికెట్ తీశాడు. ఇది నిన్న రాత్రి జరిగిన మ్యాచ్ విశేషం. ఇక మరోవైపు కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు రూ.23.75 కోట్లు పెట్టి వెంకటేష్ అయ్యర్ అనే ఆటగాడిని కొనుగోలు చేసింది. ఈ ఏడాది ఐపీఎల్ లో 8 మ్యాచ్ లు ఆడి 135 పరుగులు మాత్రమే చేశాడు. అయితే వేలం ధర అతడి పై ఒత్తిడిని పెంచుతుండొచ్చు అని మాజీ క్రికెటర్ ఆర్.పీ.సింగ్ అభిప్రాయపడటం విశేషం.

వాస్తవానికి ఒక ఆటగాడికి భారీ ధర పెట్టి కొనుగోలు చేశారంటే అతను మెయిన్ ప్లేయర్ నో.. లేక కాబోయే కెప్టెన్ అనో జట్టు నమ్ముతున్నట్టే. కానీ వెంకటేష్ అయ్యర్ ఆ రెండు కూడా కాలేకపోయారని.. వేలంలో కేకేఆర్ ఘోరంగా విఫలం చెందిందని పేర్కొన్నారు మాజీ క్రికెటర్ ఆర్.పీ.సింగ్. ఇక కోల్ కతా నైట్ రైడర్స్ ఇప్పటి వరకు 8 మ్యాచ్ లు ఆడితే వాటిలో కేవలం 3 మ్యాచ్ ల్లో మాత్రమే విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో కొనసాగుతోంది. ఇక పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ లో విజయం సాధించినప్పటికీ కోల్ కతా స్థానం మాత్రం మారదు. ప్రస్తుతం కోల్ కతా 6 పాయింట్లతో కొనసాగుతోంది. ఒకవేళ ఇవాళ విజయం సాధిస్తే.. 8 పాయింట్లు ఉంటాయి. కానీ అదే 7 వ స్థానంలో ఉండటం విశేషం.

ఇక నుంచి జరిగే ప్రతీ మ్యాచ్ లో కూడా విజయం సాధిస్తేనే కోల్ కతా ప్లే ఆఫ్స్ కి చేరుతుంది. కోల్ కతాతో పాటు సన్ రైజర్స్ పరిస్థితి కూడా అలాగే ఉంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 5 వ స్థానంలో కొనసాగుతోంది. ఇవాళ కోల్ కతాతో జరిగే మ్యాచ్ లో కూడా విజయం సాధించినట్టయితే మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. కోల్ కతాలో వెంకటేష్ అయ్యర్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ కూడా రిషబ్ పంత్ ని రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ అతను కూడా అంతగా ప్రదర్శన కనబరచడం లేదు. వాస్తవానికి ఐపీఎల్ లో ఎక్కువ ధర పలికిన ఆటగాళ్లు ఎవ్వరూ కూడా అంతగా ఫర్పామెన్స్ కనబరచరు. ఈ సీజన్ లోనే కాదు.. ఏ సీజన్ లో అయినా ఇలాంటిదే జరుగుతూ వస్తోంది. అందుకే ఈ సారి కోల్ కతా నుంచి వెంకటేష్ అయ్యర్, లక్నో నుంచి రిషబ్ పంత్ ని భారీగా ఖర్చు చేసి కొనుగోలు చేసినప్పటికీ వాళ్లు తమ ప్రతిభను మాత్రం కనబరచడం లేదు. ముందు ముందు వెంకటేష్ అయ్యర్ ఏమైనా సత్తా చాటుతాడేమో వేచి చూడాలి.

# ది ఎక్స్‌పెక్టేషన్స్ బిగిన్



యువసామ్రాట్ నాగ చైతన్య 'తండేల్' సంచలన విజయం తర్వాత మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. బోల్డ్ ఛాయిసెస్, డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆదరగొట్టె నాగచైతన్య, తన తొలి సూపర్ నేచురల్ థ్రిల్లర్ విరూపాక్షతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విజనరీ దర్శకుడు కార్తీక్ దండుతో కొలబరేట్ అవుతున్నారు. వీరిద్దరూ కలసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ ని చేయబోతున్నారు. నాగచైతన్య24 ఈ జానర్ ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి తెర వెనుక వున్న రేర్ సీన్స్ ని ప్రజెంట్ చేస్తూ "నాగచైతన్య24 – ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్" ఎలక్ట్రిఫైయింగ్ స్పెషల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. సంవత్సరాల తరబడి ఆలోచనల, నెలల తరబడి ఇంటెన్స్ ప్రీ-ప్రొడక్షన్, రోజుల తరబడి కఠినమైన రిహార్సల్స్ వరకు ఈ సినిమా టిక్ వండర్ కు ప్రాణం పోసే హార్డ్ వర్క్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. నాగ చైతన్య తన పాత్ర కోసం ఫిజికల్‌గా, మెంటల్ గా కంప్లీట్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఈ వీడియోలో గూస్బంప్స్ ఇచ్చే సీన్స్ వున్నాయి.

## మే9న వరల్డ్ వైడ్ గా 'సింగిల్'



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ మూవీ రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సింగిల్ మే9న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన హిస్టారిక్ డేట్ అనౌన్స్ మెంట్ వీడియో ఆకట్టుకుంది. హీరో శ్రీవిష్ణు మే 9న రిలీజైన కల్ట్ సూపర్ హిట్ మూవీస్ గురించి చెబుతుండగా చివర్లో నిర్మాత అల్లు అరవింద్ జైలర్ హుకుం స్టయిల్‌లో మే 9న రిలీజ్ డేట్‌ని లాక్ చేయడం ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## 'కాంత' నుంచి సముద్రఖని పవర్ ఫుల్ లుక్



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. వెరీ ట్యాలెంటెడ్ సముద్రఖని పుట్టి నరోజును పురస్కరించుకుని, టీం అతని ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రజెంట్ చేసి ఈ పోస్టర్‌లో సముద్రఖని ఫెరోషి యస్ అవతార్‌లో కనిపిం చారు. ఈ పోస్టర్ ఇది సినిమా కాల నేపథ్యాన్ని అద్భుతంగా చూపింది. అతని ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్‌తో స్టై లింగ్, అతని పాత్ర కథనం లోపవర్ ఫుల్‌గా ఉంటుందని సూచిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్త యింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు చివరి దశలో వున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట వాచ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.

# ఎన్టీఆర్ తిరస్కరించిన సినిమాలన్నీ బ్లాక్‌బస్టర్లే

- డేట్లు ఖాళీలెకపోవడమే అసలు కారణమా?
- కథలు నచ్చలేదా



జూనియర్ ఎన్టీఆర్ తన కెరీర్ లో బ్లాక్ బస్టర్ సినిమాలను అందించారు. ఆర్‌ఆర్‌ఆర్ తో పాన్ ఇండియా హీరోగానే కాకుండా గ్లోబల్ హీరోగా కూడా పేరు తెచ్చుకున్నారు.. జపాన్ లో విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్నారు. ప్రస్తుతం అయాన్ ముఖర్జీ దర్శక త్వంలో మల్టీస్టారర్ సినిమాగా వార్2 చేస్తున్నారు. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్నారు. దీనితర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 9వ తేదీన ఈ సినిమా విడుదల కాబోతోంది. ఈ సినిమా పూర్తయిన తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ఓ సినిమా ప్రారంభం కానుంది. డేట్లు ఖాళీ లేక వద్దనుకున్నారు కెరీర్ మొదటి నుంచి ఇప్పటివరకు తనదగ్గరకు ఎన్నో కథలు రాగా, చాలావరకు తిరస్కరించారు. డేట్లు ఖాళీలేకపోవడం, కొన్ని సినిమాల షూటింగ్స్ లో ఉండటం, కొన్ని కథలు నచ్చకపోవడంలాంటి కారణాలతో వాటిని తిరస్కరించారు. అలా ఆయన వద్దన్న సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ సినిమాలుగా నిలవడం విశేషం. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రవితేజ నటించిన కిక్, సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ చేసిన ఆర్య, వినాయక్ దర్శకత్వంలో నితిన్ నటించిన దిల్, బోయపాటి మొదటి సినిమా భద్ర, నాగార్జునతో ఊపిరి, కల్యాణ్ రామ్ చేసిన అతనొక్కడే, ఎవడు, కృష్ణ సినిమాలన్నీ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ దగ్గరకే వచ్చాయి. కిక్ లో కామెడీ ఎక్కువగా ఉండటంతో వద్దనుకున్నారు. ఆర్య కథ వచ్చిన సమయానికి కొన్ని ప్రేమకథలు చేసివుండటంతో అది కూడా వద్దనుకున్నారు. బోయపాటి తన మొదటి సినిమా భద్ర తారక్ తో చేయాలని ప్రయత్నించినప్పటికీ డేట్లు ఖాళీ లేకపోవడంతో కుదర్లేదు. ఆ సినిమా తారక్ చేసుంటే మరోలా ఉండేది ఇలా పలు సినిమాలను వదులుకోగా అవన్నీ సూపర్ హిట్ సినిమాలయ్యాయి. భద్ర సినిమా తారక్ చేసుంటే మరో లెవల్ లో ఉండేదని అభిమానులు కూడా అభిప్రాయపడుతున్నారు. వార్2, డ్రాగన్ సినిమాలతో పాన్ ఇండియాస్థాయిలోను, అంతర్జాతీయంగా పేరు తెచ్చుకుంటాడని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఆసక్తి రేకెత్తించేలా 'యముడు'



ప్రస్తుతం మైథలాజికల్ టచ్ ఉన్న చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లు అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు'. ధర్మో రక్షతి రక్షితః అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఇది వరకు రిలీజ్ చేసిన 'యముడు' టైటిల్ పోస్టర్, దీపావళి స్పెషల్‌గా రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో యముడి రూపంలో జగదీష్ అందరినీ భయపెట్టించేశారు. వెనకాల ఉన్న మహిషాకారం, యముడి చేతికి ఉన్న సంకెళ్లు ఇలా అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. హీరోయిన్‌ను యమపాశంతో కట్టి పడేసిన తీరు, యముడి ఆహార్యంలో హీరో కనిపించిన తీరు చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే అనేలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

## హిట్3 లో స్టోరీతో కనెక్షన్ వుండే చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ చేశాను



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ హిట్: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. HIT: The 3rd Case మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధిశెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాలో మీ క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో మృదుల అనే పాత్రలో కనిపిస్తాను. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో మీరు టీజర్ ట్రైల ర్‌లో ఆల్రెడీ చూశారు. ఇంటెన్స్ వైలెన్స్ తో కూడిన క్యారెక్టర్ అది. వైలెన్స్‌తో పాటు ఆ క్యారెక్టర్‌లో చాలా యాంగిల్స్ ఉంటాయి. అర్జున్ సర్కార్‌కి డిఫరెంట్‌గా ఉండే క్యారెక్టర్ మృదుల. అర్జున్ సర్కార్ మృదుల మాట తప్పితే ఇంకెవరి మాట కేర్ చేయరు. మృదుల ఇండిపెండెంట్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్‌లో కొన్ని లేయర్స్ ఉన్నాయి. చాలా ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ అది. మీరు సినిమా చూస్తు న్నప్పుడే పూర్తిగా తెలుసుకోవాలి.

**ఈ కథలో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**

నిజానికి ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్స్‌లో హీరోయిన్ పాత్రకు అంత ప్రాధా న్యత ఉండదు. కానీ డైరెక్టర్ శైలేష్ కొలను బ్రిలియంట్ రైటర్. మీరు హిట్, హిట్ 2 సినిమాలు గమనిస్తే ఒక్కొక్క సినిమాకి హీరోయిన్ క్యారెక్ట రైజేషన్లో చాలా ఇంపార్టెన్స్ పెరిగి ఉంటుంది. కథలో హీరోయిన్ క్యారెక్టర్ కూడా బ్లెండ్ అయి ఉంటుంది. హిట్ 3లో కూడా హీరో యిన్ క్యారెక్టర్‌ని ఇంకా బెటర్ చేశారు. కథలో చాలా మంచి కనెక్షన్ ఉంటుంది. కథలో ఎంత ఇంపార్టెంట్ ఉందో సినిమా చూస్తున్నప్పుడు మీకే తెలుస్తుంది.

**నానితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నాని సినిమాలన్నీ చూశాను. నేచురల్ పెర్ఫార్మర్. ఆయన చాలా గ్రౌండె డ్‌గా ఉంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ వండర్ఫుల్ ఎక్స్పీ రియన్స్. చాలా కంఫర్ట్ ఇచ్చారు. అలాంటి కంఫర్ట్ జోన్ ఇస్తే పెర్ఫా ర్మన్స్ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది.

## శర్వాతో అనుపమ



చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చశర్వా38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మి స్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణా లతో ప్రతిష్టాత్మ కంగా నిర్మించబడుతుంది. ప్రీ-ప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసు కుంది. ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్ శర్వా సరసన హీరోయిన్‌గా నటించడా నికి ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు పేరుగాంచిన అనుపమ చేరిక సినిమా కథనానికి డెప్త్ జోడిస్తుంది. కథలో అనుపమ పాత్ర చాలా కీలకంగా వుండబోతోంది. అనౌన్స్ మెంట్ పోస్టర్ అనుపమన రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో 1960ల నాటి సినిమా వరల్డ్‌కి సరిపోయేలా దుస్తులు ధరించి కనిపించారు. పోస్టర్ ఆమె పాత్ర కథాంశానికి తీసుకువచ్చే బలం, సంక్లిష్టత గురించి తెలిజేస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044